ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
22-07-2025,మంగళవారం

# కృష్ణా, గోదావరి పొంగుతున్నా..అలుగుపారని చెరువులు

.తెలంగాణ వ్యాప్తంగా చెరువుల్లో సగటునా నీరు కూడా నిండలేదు
.వర్షాపాతం నమోదైనా 15శాతం
.ఎస్సారెస్పీలో 21 టిఎంసిలు నీరు
.భూగర్భ జలాల లభ్యత 10.41 మీటర్లు





**జూలై21, హైదరాబాద్:** గోదావరి కృష్ణా నదులలో ఉద్భత ప్రవాహం ఉన్నప్పటికి అలుగుపారని చెరువులతో ఆశలు అడుగంటుతున్నాయి. కృష్ణా, గోదావరి నదుల నుంచి ఇప్పటికే వేల టిఎంసిల నీరు సంద్రం పాలవుతున్నాయి.కృష్ణాగోదావరి ఉరకలెత్తుతం టే మరోవైపు బేసిన్లోని చెరువులు చూస్తే ఆశించిన రీతిలో నీరు లేక వెలవెలపోతు న్నాయి.తెలంగాణ అంతటా వర్షాభావం కొన సాగుతుండటంతో అన్నదాతలలో నైరాశ్యం నెలకొంది. బోర్లపై సాగు చేస్తుండటంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.తెలంగాణ వ్యాప్తంగా చెరువుల్లో సగటునా నీరు కూడా నిండలేదు మహబూబాబాద్, కామారెడ్డి, వికరాబాద్, నల్లగొండ, రాజన్నసిరిసిల్ల, హైదరబాద్, వరంగల్, మెదక్, మేడ్చల్ మల్కాజ్గరి, హనుమకొండ, కరీంనగర్, నిజామాబాద్, సూర్యపేట, నిర్మల్, ములుగు, జనగాం, సంగారెడ్డి, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో నేటికి లోటు వర్షాపాతం ఉండటంతో అక్కడ చెరువుల్లో పదిశాతం మించి కూడా కొత్త నీరు చేరలేదు. యాదాద్రి భువనగిరి, కుమురంభీం జిల్లాలో సాధారణ వర్షాపాతం నమోదైనా 15శాతం కొత్త నీరు చెరువుల్లోకి వచ్చి చేరలేదు. భద్రాద్రి కొత్తగూడం, ఖమ్మం జిల్లా నుంచి గోదావరి ఉరకలై పరుగులు పెడుతున్నా స్థానికంగా చెరువులు కుంటలలో ఆశించిన నీరు చేరుకోలేదు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 44వేల చెరువుల్లో సగటునా 17శాతం నీరు కూడా నిండలేదు. సాగు కాలం దాటుతున్నా చెరువులు, కుంటల్లో నీరు లేక పంటల సాగు సందేహంగా మారింది. లక్షల ఎకరాల్లో సాగు కావాల్సిన పంటలు వందల ఎకరాల్లోనూ సాగవలేదు. గోదావరి కృష్ణా బేసిన్ లోని అనేక గ్రామాల్లో చెరువులు జలం లేక ఎండి నెర్రలువాచాయి. ఎస్సారెస్పీ.కాళేశ్వరం ప్రాజెక్టుల నుంచి నీరు రాకున్నావాటి దిగువ నుంచి ప్రవహించే నీటితో దేవాదుల ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసుకోవచ్చు.దేవాదుల,ప్రాజెక్టు మూడో దశలో నిలిచిన అసంపూర్తి పనులు పూర్తిచేస్తే 38టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవడంతోపాటు, ఆ నీటిని చెరువులకు మళ్లించాలని రైతులు కోరుతున్నారు.ఐనాపూర్ శివారులోని తపాసుపల్లి జలాశయం నుంచి గత ఎనిమి సంవత్స రాలు గా నీటిని కాలువలు,గొట్టాపు మార్గాల ద్వారా తరలించి చెరువులు నింపడంతో చేర్యాల సబ్ డివిజన్లో భూగర్భజల మట్టం పెరిగింది.ఎండిపోయిన వ్యవసాయ బావుల్లో నీట ఊటలు పుట్టుకొ చ్చాయి.ఈ ఏడాదిలో గత వారం కేవలం రెండు రోజులు మాత్రమే గోదావరి ఎత్తిపోయించారు. ఆతర్వా తనిలి పేశారు. >>2



# కల్తీ మద్యం తయారీ ముఠా గుట్టురట్టు

**జూలై21,హుజూర్ నగర్ (నల్గొండ):** హుజూర్నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువు మండలంలో కల్తీ మద్యం తయారు చేసే ముఠా గుట్టు రట్టయింది.ఆంధ్ర పోలీస్ సమాచారంతో తెలంగాణ ప్రాంతంలోని హుజూర్నగర్ ఎక్సైజ్ పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించి మూడు ప్రాంతాల్లో కల్తీ మద్యం తయారు చేసే ముఠాను పట్టుకున్నారు.స్పిరిట్ కల్తీ మద్యం కల్తీ మద్యం తయారు చేస్తున్న ప్రాంతంలో కనిపించిన స్పిరిట్ కల్తీ మద్యం సీసాలు 20 లీటర్ల క్యాన్లు కనిపించిన తీరు ఎక్సైజ్ పోలీసులను కంగు తినిపించింది. మేళ్లచెరువు మండల కేంద్రంలో,మండల పరిధిలోని వేపల మాదారం, రామాపురం గ్రామంలో ఈ కల్తీ మద్యం దందా నిర్వహిస్తున్న తీరు చూసి పోలీసులే ఈ అవాక్కయ్యారు. మూడు ప్రాంతాల్లో వివిధ మద్యం దుకాణంలో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు కల్తీ మద్యాన్ని తయారు చేస్తూ రెడ్ హ్యాండెడ్ గా దొరికారు.వీరందరూ తయారు చేస్తున్న కల్తీ మద్యాన్ని ఆంధ్ర ప్రాంతానికి తరలించగా గుంటూరు జిల్లా రేపల్లెలో ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. దీంతో తీగలాగితే డొంకంతా కలిగినట్టు దొరికిన వ్యక్తులు మేళ్లచెరువు మండలం నుంచి వచ్చినట్లు సమాచారం ఇవ్వగా, సమాచారాన్ని హుజూర్నగర్ ఎక్సైజ్ పోలీసులకు అందించారు.దీంతో ఎక్సైజ్ పోలీసులు మేళ్లచెరువు, వేపల మాదారం, రామాపురం గ్రామంలో దాడులు చేసి కల్తీ మద్యం తయారు చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో శంకర్ >>2



## కోనేరు హంపి ని అభినందించిన: సిఎం

**జూలై21, విజయవాడ:** అంతర్జాతీయ వేదికపై కొనేరు హంపి మరింత ప్రకాశించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు.ఫిడే వరల్డ్ కప్ సెమీఫైనల్ కు చేరిన తొలి భారత మహిళగా ఆమె అరుదైన రికార్డు సాధించారని అభినందించారు.హంపి సాధించిన విజయంపట్ల గర్వంగా ఉందన్నారు. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు.భారతీయ చెస్కు గర్వకారణమైన క్షణం అని వెల్లడించారు.దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయక మని వ్యాఖ్యానిం చారు.టైటిల్ను ఇంటికి తీసుకురావాలని కోరారు.అగ్రశ్రేణి చెస్ క్రీడాకారిణి,గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సూపర్ ఫామ్ను కొనసాగిస్తోంది.గత ఏడాది ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్గా నిలిచిన ఆమె.ఇప్పుడు ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ సెమీ ఫైనల్ చేరిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది.

# కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కన్నుమూత



**జూలై21, కేరళ మాజీ** ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత వీఎస్ అచ్యుతానందన్ (101) సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు,అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా పబ్లిక్ జీవితానికి దూరంగా ఉన్నారు.ఆయన్ను పేదల పక్షపాతిగా, నిజాయితీకి ప్రాతినిధిగా దేశ ప్రజలు గుర్తు చేసుకుంటారు.వీఎస్ జీవితమంతా ప్రజల పక్షంలోనే సాగింది.సీపీఐ నుంచి విడిపోయిన సీపీఎం పార్టీ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారు. 32 మంది వ్యవస్థాపకుల్లో ఆయన ఒకరు. 1965 నుంచి 2016 వరకు పదిసార్లు శాసనసభకు పోటీ చేసి, ఏడు సార్లు విజయం సాధించారు. 2006లో 82 ఏళ్ల వయసులో సీఎంగా బాధ్యతలు స్వీకరించి సీపీఎంను తిరిగి అధికారంలోకి తెచ్చారు.పేద జీవితం నుంచి నేతగా ఎదుగుదల 1923లో అలప్పుజాలో ఓ పేద కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే కష్టాలు ఎదుర్కొన్నారు. తల్లిదండ్రులను చిన్న వయసులోనే కోల్పోయారు. యువకుడిగా టైలర్ షాపులో పని చేశారు. కొబ్బరి పరిశ్రమలో పనిచేసే సమయంలో కమ్యూనిస్టు ఉద్యమంలో చేరారు. అంతటి సమర్పణతో పార్టీ కోసం జీవితం అంకితం చేశారు.వీఎస్ మృతిపై సీపీఎం పార్టీ స్పందిస్తూ ఆయనకు రెడ్ సెల్యూట్ ప్రకటించింది. పార్టీ తరఫున అనేక >>2

# మహిళలకు ఆర్టీసి ఉచిత బస్సు పథకం



**జూలై21, విజయవాడ:** రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలుచేయనున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకంలో మహిళలకు జీరో ఫేరో టిక్కెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు సూచించారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు. ఉచిత ప్రయాణంతో ఎంతమేర వారికి డబ్బులు ఆదా అయ్యాయి అనే అంశంపై స్పష్టత ఉండాలన్నారు.100 శాతం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ.వంటి వివరాలు ఆ టిక్కెట్లో పొందు పరచాలని చెప్పారు.సోమవారం సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం పై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఏపి రాష్ట్రాలకు ఆర్థికంగా ఎంతభారం పడింది. మన రాష్ట్రంలో ఎంత వ్యయం కానుందనే అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చిం చారు.జీరో ఫేర్ టిక్కెట్ ఇవ్వడం ద్వారా ఎంత లబ్దిపొందారనే విషయం రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులు అందరికీ సులభంగా తెలుస్తుందని ముఖ్యమత్రి అన్నారు.ఇందుకు సంబంధించి సాఫ్ట్వేర్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఎట్టిపరిస్థితుల్లో పథకాన్ని ఆగస్ట్ 15 నుంచి సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఆర్టీసీని లాభాల బాట పట్టించండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం త్వరలో అమలు చేస్తున్నందున ఆర్టీసీకి భారం కాకుండా అధికారులు కార్యచరణ చేపట్టాలన్నారు. ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణా వ్యయం తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభాలబాట పట్టించాలని సిఎం సూచించారు.లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలు న్నాయి.అనే అంశం పై చర్చ జరగాలన్నారు.ఆదా యం వృద్ధికి ఎటువంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై ఒక కార్యాచరణ రూపొందించాల న్నారు.మరోవైపు రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రానిక్ బస్సులుమాత్రమే కొనుగోలు చేయాలని అధికారు లకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్న వాటిని ఎలక్ట్రికల్ బస్సులుగా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని,అలాగే ఇందుకు అవసరమ య్యే విద్యుత్ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు.అన్నిఆర్టీసీ డిపోల్లో నూ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేఅంశం పైనా అధ్యయనం చేయాలని సిఎం స్పష్టం చేశారు.



# అన్నవరం దేవేందర్ కు దాశరథి పురస్కారం

**జూలై21,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన దాశరథి కృష్ణమాచార్య పురస్కారం-2025నుప్రముఖ కవి, రచయిత అన్నవరం దేవేందర్‌కు ప్రకటించింది. దాశరథి జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్స రం ఈ అవార్డును ప్రభుత్వం ప్రదానం చేస్తూ వస్తోంది.ఈ ఏడాది రవీంద్రభారతిలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవేందర్‌కు అవార్డును అందజేయనున్నారు.సాహిత్య రంగంలో దేవేందర్ కృషి హుస్నాబాద్‌కు చెందిన అన్నవరం దేవేందర్ సాహిత్య రంగంలో విశేషసేవలం దించారు.మాత్రమే కాకుండా జర్నలిస్టుగా కూడా పలు పత్రికల్లో పనిచేశారు.ఆయన రచనల్లో సామాజిక సందేశం, గ్రామీణ జీవితం, ప్రజల అనుభవాలు విరివిగాప్రతిఫలిస్తాయి. తొవ్వ,నడక,బువ్వకుండ,ఇంటి దీపం,వంటి కవితా సంపుటులతో పాటు,సంచారం, అంతరంగ,ఊరిదస్తూరి-2020వంటి రచనలు >>2

# జైల్లో ప్రత్యేక వసతుల కోసం మిథున్‌రెడ్డి పిటిషన్లు

.ప్రత్యేక గది, టీవీ, సహాయకుడూ కావాలట
.కోర్టు స్పందన - జైలు అధికారులకు ఆదేశం
.మిథున్ రెడ్డి రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.
.జైలు కూడా వీఐపీ సూట్‌లా ఉండాలనే భావన



**జూలై21,** మద్యం కుంభకోణం కేసులో అరెస్టైన వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి ప్రస్తుతం రాజమహేంద్ర వరం జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే ఆయన సాధారణ ఖైదీలలాగే ఉండాలనే పరిస్థితిని అంగీకరించడం లేదు. జైలులో తనకు ప్రత్యేక వసతులు కావాలని విజయవాడ ఏసీబీ కోర్టును ఆశ్రయించారు.మిథున్‌రెడ్డి రెండువేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.వాటిలో ఆయన చేసిన డిమాండ్లు ఒక్కొక్కటిగా చూస్తే ఆశ్చర్యం కలిగించేలా ఉన్నాయి.ఇంటి మాదిరి అల్పాహారం, మూడుపూటల హోంఫుడ్, కిన్లే వాటర్ బాటిల్స్, కొత్తపరుపు, కొత్తదిండు కావాలని కోరారు.ప్రత్యేక గది,టీవీ,సహాయకుడూ కావాలట జైలులో వెస్ట్రన్ కమోడ్‌తో కూడిన ప్రత్యేక గది, ఆ గదిలో ఓ టీవీ,సేవలు అందించే వ్యక్తి ఉండాలని కూడా కోరారు.దినపత్రికలు,వాకింగ్ షూలు,దోమల తెర కూడా లిస్టులో ఉన్నాయి.ఇది చూస్తే,ఓ రాజకీయ నాయకుడికి జైలు కూడా వీఐపీ సూట్‌లా ఉండాలనే భావన స్పష్టంగా కనిపిస్తోంది.మిథున్ రెడ్డి కోరిన మరో భాగం-యోగా మ్యాట్, ప్రొటీన్ పౌడర్,గదిలో టేబుల్,తెల్లకాగితాలు,పెన్ను వంటి అవసరాలపై ఉండటం గమనార్హం.అంటే జైలులో ఉండే సమయంలో ఆరోగ్యం, రాతలపై దృష్టి పెట్టాలన్నది ఆయన ఉద్దేశంగా కనిపిస్తోంది.కోర్టు స్పందన-జైలు అధికారులకు ఆదేశం ఈ పిటిషన పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. అభ్యంతరాలుంటే తెలియజేయాలని రాజమహేం ద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశాలు జారీ చేసింది.ఈ రోజు ఉదయం నేరు గాకోర్టులో హాజరై వివరణ ఇవ్వాలని సూచించిం ది.మిథున్‌రెడ్డి కోరికలు సామాన్య ఖైదీలకు అందని ప్రత్యేకతలు.ఇదిరాజకీయం, శక్తి, హోదా -అన్నిటి కోర్టు చివరికి ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.


## ఐఎంఎఫ్ నుంచి వైదొలగనున్న గీతా గోపీనాథ్



**జూలై21,** ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి గీతా ఆగస్టు మాసంలో వైదొలగుతారని ఐఎంఎఫ్ ప్రకటించింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి(ఐఎంఎఫ్)లో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్గా పనిచేస్తున్న గీతా గోపీనాథ్ ఆగస్టులో తన పదవి నుంచి వైదొలగనున్నారు. ఈ మేరకు ఐఎంఎఫ్ ఓ ప్రకటనలో తెలిపింది. తొలి మహిళగా చరిత్ర సృష్టించారు గీతా గోపీనాథ్ 2019లో ఐఎంఎఫ్ చీఫ్ఎ కానమిస్ట్ నియమితులయ్యారు.ఆ పదవిని చేపట్టిన తొలిమహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కీలక విధానాలు రూపొందించడంలో ఆమెకీలకపాత్ర పోషించారు.2022లో ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ హోదాలోకి ప్రమోట్ కావడంతో మరో మైలురాయిని సాధించారు. గ్లోబల్ పాండమిక్,ఆర్థిక మాంద్యం వంటి క్లిష్టపరిస్థితుల్లో ఐఎంఎఫ్ కు మార్గదర్శకత్వం ఇచ్చారు.కరోనాతో పలు దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి.ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో చాకచక్యంగా వ్యవహరించిన నేత ఉపాధిలేక అనేకులు ఆర్థిక ఇబ్బందుల గుండా >>2

# తెలంగాణ టెట్ రిజల్ట్స్ విడుదల

**జూలై21, తెలంగాణ రాష్ట్రంలోని** అభ్యర్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న టెట్ 2025 ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ చివరికి విడుదల చేసింది. జూన్ 18 నుంచి 30మధ్య నిర్వహించిన పరీక్షల ఫలితాలు మంగళవారం అధికారికంగా విడుదలయ్యాయి.పరీక్షా వివరాలు: పేపర్ 1పేపర్ 2ఈసారి టెట్ పరీక్షను మొత్తం 16 సెషన్లలో, ఏడు భాషలలో నిర్వహించారు. పరీక్షల కోసం 90,205 మంది అభ్యర్థులు హాజరయ్యారు. టీజీ టెట్ 2025 ఫలితాల్లో 33.98శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద 30,649 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు విద్యాశాఖ వెల్లడించింది. టెట్ ఫలితాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మంగళవారం ఆన్ లైన్ లో నేరుగా విడుదల చేశారు. పేపర్ 1 పరీక్షకు 47,224 మంది హాజరైతే.. 29,043 మంది పాస్ అయ్యారు. పేపర్ 2 లో మ్యాథ్స్ అండ్ సైన్స్ పేపర్ లో 48,998 మంది పరీక్ష రాస్తే 17,574 మంది క్వాలిఫై అయ్యారు. పేపర్ 2 లోని సోషల్ స్టడీస్ లో 41,207 మంది ఎగ్జామ్ రాస్తే 13,075 మంది ఉత్తీర్ణులయ్యారు.ఫలితాలు ఎలా చెక్ చేయాలి?2025 ఫలితాలు చెక్ చేయాలంటే ఈ స్టెప్స్ ఫాలో అవ్వండి:అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్ళాలి.హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేయాలిమీరు రాసిన పేపర్‌ను సెలెక్ట్ చేయండి మీ పుట్టిన తేదీ ఎంటర్ చేయండి.ఆ తర్వాత బటన్ క్లిక్ చేస్తే ఫలితం స్క్రీన్ పై కనిపిస్తుంది.ఫలితాన్ని డౌన్‌లోడ్ చేసుకుని భవిష్యత్తుకు సేవ్ చేసుకోండి.టెట్‌లో ఒక్కసారి క్వాలిఫై అయిన అభ్యర్థులు డీఎస్సీ పరీక్ష రాసేందుకు అర్హులు అవుతారు. టెట్ సర్టిఫికెట్‌కు ఎక్స్‌పైరీ ఉండదు.




అందుకే ప్రతి టెట్‌లో కొత్తగా రాయాలనుకునే అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది.ప్రభుత్వ హామీ మేరకు రెండోసారి టెట్ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం, టెట్‌ను ఏడాదిలో రెండు సార్లు నిర్వహించనున్నారు. 2024 చివరలో నిర్వహించిన టెట్‌కు కొనసాగింపుగా, 2025 జూన్‌లో మరోసారి పరీక్ష జరిపారు.

## కల్తీ మద్యం తయారీ ముఠా గుట్టురట్టు

>> అనే వ్యక్తి స్థానికంగా ఉన్న నూకల ప్రకాష్ వ్యక్తి యొక్క రైస్ మిల్ లో కల్తీ మద్యం తయారు చేస్తూ ఆంధ్ర ప్రాంతానికి సరఫరా చేస్తున్నట్లు తేలింది. రైస్ మిల్లులో భారీ ఎత్తున కల్తీ మద్యం లభ్యమయింది.కల్తీ మద్యం తో పాటు 40 కాటన్ల కల్తీ మద్యం సీసాలు, మద్యం తయారీకి ఉపయోగించే 830 లీటర్ల స్పిరిట్ కూడా లభ్యమైనట్టు తెలిసింది. వేపల మాదారం గ్రామంలో లొడంగి నవీన్ ఇంట్లో కూడా కల్తీ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు మండల కేంద్రమైన మేళ్లచెరువులో నాగరాజు అనే వ్యక్తి నుంచి కల్తీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ముగ్గురు వ్యక్తులు కూడా వివిధ మద్యం దుకాణాల్లో పనిచేసిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని ఈ కల్తీ మద్యం దందాకు పాల్పడ్డట్టు తెలుస్తోంది. కల్తీ మద్యం తో పాటు ఏపీ 07 డి జెడ్ 6789 నెంబర్ గల కారు ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ కల్తీ మద్యం తయారీ హుజూర్నగర్ తో పాటు కోదాడ నియోజకవర్గంలో కూడా పలు ప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం. వీటిపై కూడా ఎక్సైజ్ పోలీసులు కూపి లాగుతున్నట్లు తెలిసింది.

## కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ కన్నుమూత

>>నేతలు ఆయన సేవలను కొనియాడారు. సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు మచ్చలేని మహానేత"గా వర్ణించారు. అచ్యుతానందన్ ఆదర్శాలే సీపీఎం బలంగా నిలిచే కారణమని చెప్పారు.పలువురు నేతల నుంచి సంతాపం వీఎస్ మృతిపై పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేటీఆర్ అచ్యుతానందన్ జీవితాన్ని ఈ తరం నేతలకు స్ఫూర్తిగా అభివర్ణించారు. మాజీ మంత్రి హరీష్ రావు ఆయన ప్రజాపక్ష నేతగా గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు సానుభూతి ప్రకటించారు.వీఎస్ అచ్యుతానందన్ జీవిత విశిష్టత ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ఆయన ఎలాంటి రాజీపడక పోరాడిన పద్ధతి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుంది. వామపక్ష ఉద్యమానికి చివరి లెజెండ్ కాస్తే వీఎస్ అని అంటున్నారు రాజకీయవర్గాలు.

## ఐఎంఎఫ్ నుంచి వైదొలగనున్న గీతా గోపీనాథ్

>> పయనించారు. చిన్నదేశాలు, పర్యాటకపై ఆధారపడ్డ దేశాలు అయితే కోలుకోలేని దెబ్బతగిలింది. అయితే ఈ పరిస్థితుల్లో గీతా తన చాకచక్యతను చాటి, ఆ సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొన్నారు. ఈ సీజన్లో ఆమె తీసుకున్న నేటికి ఆదర్శప్రాయంగా ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదు. ప్రొఫెసర్గా కొనసాగనున్న గీతా గోపీనాథ్ గీత గోపీనాథ్ పదవి నుంచి వైదొలగిన తర్వాత తిరిగి హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్గా చేరనున్నారు. ఆమె తర్వాత ఆ పదవి చేపట్టే వ్యక్తి పేరును త్వరలోనే ప్రకటిస్తామని ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టాలిన్ జార్జివా తెలిపారు. ఐఎంఎఫ్ ఆమె చూపిన నైపుణ్యం, నాయకత్వం ప్రపంచ ఆర్థిక రంగంలో చిరస్మరణీయంగా నిలిచే అవకాశముంది. అంతేకాదు అకడమిక్ రంగంలోనే గణనీయమైన సేవలు అందించిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. అంకితభావంతో పనిచేసే గీతాగోపీనాథ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుంది అనడంలో అనుమానం లేదు.

## అన్నవరం దేవేందర్ కు దాశరథి పురస్కారం

>> ఆయన రచనా వైవిధ్యాన్ని నిరూపించాయి.దాశరథి జయంతి వేడుకల్లో సాహిత్య ధురనం దాశరథి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పురస్కార ప్రదానోత్సవం తెలంగాణ సాహిత్యాభిమానులకు ఒక సాంస్కృతిక ఉత్సవంలా మారింది. దాశరథి కృష్ణమాచార్య వంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, కవి పేరిట వచ్చే ఈ అవార్డు, ప్రస్తుత తరం రచయితలకు గౌరవంగా భావించబడుతుంది. ఈ ఏడాది అవార్డుకు దేవేందర్ ఎంపిక కావడం తెలుగు సాహిత్య ప్రపంచంలో ఆనందదాయక ఘటనగా మారింది.

## 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం లోక్సభలో కేంద్రం వెల్లడి



**జూలై21,గుంతకల్లు రైల్వే:** కేంద్రప్రభుత్వ సిబ్బందికి సంబంధించిన 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్ సభకు తెలిపారు. సోమవారం తమిళనాడులోని శ్రీ పెరంబదూర్ నుంచి లోక్సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న డిఎంకె సభ్యుడు టిఆర్ బాబు, ఉత్తరప్రదేశ్లోని దౌరాహ్రా నుంచి సమాజ్ వాది పార్టీ నుంచి లోక్సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఆనంద్ బహదూరియాలు అడిగిన ప్రశ్న (నెంబర్ :150)కు మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిస్తూ కేంద్రప్రభుత్వం సర్వీసులలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాల పెంపుదలకు సంబంధించిన 8వ కేంద్రవేతన సంఘానికి సంబంధించి చైర్పర్సన్, సభ్యులతో ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించినట్లు వెల్లడించారు.

## కృష్ణా, గోదావరి పొంగుతున్నా.అలుగుపారని చెరువులు



>> నాట్ల కోసం వరి నారు పోసి సాగునీటికి ఎదురుచూస్తున్నారు. దీంతో గోదావరి జలాలతో తపాసుపల్లి రిజర్వాయరు నింపి చెరువుల్లోకి తరలించాల్సిన అవసరం పెరిగింది. గత ఎనిమిది సంవత్సరాలుగా ఏటూరానాగారం వద్ద గోదావరి నీటిని గొట్టాల ద్వారా తపాసుపల్లి జలాశయంలోకి ఎత్తిపోసి అక్కడి నుంచి నిరుటి వరకు చెరువుల్లోకి తరలించారు. అలా గతంలో చేర్యాల, కొండపాక, కొమురవెల్లి, ధూల్మిట్ట, మద్దూరు, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలాల్లో సుమారు 50 చెరువులకు పైగా నింపేవారు. ఇవుడు ఆపరిస్థితి లేదు. ఇటు వర్షాభావ పరిస్థితులు, గోదావరి జలాల తరలింపు ఆలస్యంతోచెరువులు నిండుకున్నాయి. నీటి గుంతల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో 50 వేల ఎకరాల ఆయకట్టు సాగు పరిస్థితి దయనీయంగా మారింది. తాగునీటికి సైతం ఇబ్బంది ఏర్పడే పరిస్థితులు ఎదురవుతున్నాయి. లక్నవరంలో 12 అడుగులలో నీరు ఉంది. రామప్ప, గణపసముద్రం, బయ్యారం పెద్దచెరువు, పాకలసరస్సు, మైలారం రిజర్వాయర్ నీటి మట్టం తక్కువగా ఉంది. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో నీటిజాడలు కానరావడం లేదు.ఎస్సారెస్సీలో 21 టిఎంసిలు నీరు ఎస్సారెస్సీలో 21 టిఎంసిలు మాత్రమే నీరు ఉండటంతో ఉత్తర తెలంగాణలో చెరువులు నింపలేదని పరిస్థితి ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తేనే నిజాంసాగర్ జలాశయం ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరందుతుంది. ఇటీవల నిజామాబాద్ నగరం, బోధన్ పట్టణ ప్రజల తాగు అవసరాలకు నీటిని విడుదల చేయడంతో నిల్వలు తగ్గుముఖం పట్టాయి. జలాశయంలో ఉన్న కొద్దిపాటి నీటిని 149 డిస్ట్రిబ్యూటర్ అలీసాగర్ ఎత్తిపోతల పథకం వరకు 1.15 లక్షల ఎకరాల ఆయకట్టుకు అందించడంతో రైతులు వరితోపాటు ఇతర పంటలు వేస్తున్నారు. నిజామ్సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు అందులో 17.802 టీఎంసీల నిల్వ సామర్థం ఉంది. ప్రస్తుతం 1391 అడుగుల ఎత్తులో 4.703 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది. జలాశయం నుంచి నిజామాబాద్, బోధన్ పట్టణ ప్రజల తాగునీటి కోసం జూన్ 18 నుంచి 25వ తేదీ వరకు 0.75 టీఎంసీలు, వానాకాలం పంటలకు ఇప్పటివరకు 0.72 టీఎంసీలను విడుదల చేశారు. పంటల సాగుకు ప్రస్తుతం రెండోసారి 1200 క్యాసెక్కుల నీటిని అధికారులు వారబందీ పద్ధతిలో విడుదల చేస్తున్నారు. ఎగువన వర్షాలు కురవకపోతే నిజామ్సాగర్ నుంచి ఆయకట్టుకు మరో రెండు విడతలు మాత్రమే నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరుణుడి రాక కోసం ఎదురుచూస్తున్నారు. కొండపోచమ్మ నుంచి వయా హల్దీవాగుతో నిజామ్సాగర్ నీరు తరలించేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో అవకాశం ఉన్నా గత పాలకుల వైఫల్యాలను ఎత్తి చూపే క్రమంలో ఉపయోగించడానికి ప్రస్తుత పాలకులు వాడుకోంటున్నారు. దీనితో రైతులకుఇబ్బంది కలుగుతోంది.భూగర్భ జలాల లభ్యత 10.41 మీటర్లు నల్గొండ సూర్యాపేట జిల్లాల్లో భూగర్భ జలాల లభ్యత కొంత మెరుగ్గానే ఉన్నప్పటికీ, చిన్న, మధ్యతరహా నీటివనరులలో నీరు లేకుండా పోయింది. యాదాద్రిలో పరిస్థితి తీవ్రంగా ఉంది. యాదాద్రి జిల్లాలో గతేడాది జూన్లో భూగర్భ జలాల లభ్యత 10.41 మీటర్లు ఉండగా. ఈ ఏడాది జూన్లో 12.22మీటర్లుగా నమోదైంది. ప్రస్తుతం సాగునీటి విడుదల లేకపోవడంతో.. పంటల సాగు కోసం బోర్లు, మోటార్లను ఆశ్రయించాల్సి రావడంతో జలాలు మరింత లోతుకు పడిపోయే ప్రమాదముందని నిపుణులు భావిస్తున్నారు. జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 1 నుంచి జులై 15 వరకు అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో 47 శాతం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. నల్గొండలో 37శాతం, యాదాద్రిలో 36 శాతం తక్కువగా నమోదైంది. యాదాద్రి జిల్లాలో భువనగిరిలో 65 శాతం, బీబీనగర్, గుండాలలో 62శాతం తక్కువగా వర్షపాతం నమోదైంది. యాదాద్రి జిల్లా నారాయణపురం మండలంలో సాధారణం కంటే 71 శాతం అదనంగా వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లాలో వర్షాభావం పెరిగిన ఉష్ణోగ్రత కారణంగా వ్యవసాయంతోపాటు గృహ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగింది. జిల్లాలో 77 వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. జులైలో ప్రతి రోజు 5.8 మిలియన్ యూనిట్ల విద్యుత్తు డిమాండ్ లక్ష్య ఉంది. గత ఆరు రోజుల వినియోగం పరిశీలిస్తే డిమాండ్కు సమీపిస్తోంది. 14 జూలైన జిల్లాలో 5.07 మిలియన్ యూనిట్లు వాడారు. వర్షాలు లేకపోవడం, బోర్ల నీటిని వినియోగించడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇలానే ఉంటే విద్యుత్తు కోతల ప్రమాదం పొంచి ఉండనుంది .

## సూర్యాపేటలో నగల దుకాణం నుంచి 8 కిలోల బంగారం చోరీ



**జూలై21,సూర్యాపేటలో** దొంగలు సినిమా సీన్లకు తలమానిన చోరీకి పాల్పడ్డారు.మహాత్మాగాంధీ రోడ్డులోని ప్రముఖ నగల దుకాణాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.ఈ దుకాణం వెనుక భాగంలో ఉన్న బాత్‌రూమ్ గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించారు. ఇకపై గ్యాస్ కట్టర్ సాయంతో లాకర్ గదిలోని ఇనుప షట్టర్‌ను కట్ చేశారు.దొంగలు ఎత్తుకెళ్లిన ఆస్తిలో రూ.7 కోట్ల విలువ గల 8 కిలోల బంగారు ఆభరణాలు,రూ.18 లక్షల నగదు ఉన్నాయి. మొత్తం మోతాదుగా దొంగతనం జరిగిందని పోలీసులు తెలిపారు.యజమాని ఈ విషయం సోమవారం ఉదయం గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసుల విచారణ వేగంగా సాగుతోంది.ఈ దొంగతనంపై కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు. సూర్యాపేట ఎస్పీ నరసింహ, డీఎస్పీ ప్రసన్నకుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.క్లూస్ టీంలు,పోలీస్ డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి ఆధారాలు సేకరించారు. బాత్‌రూం గోడకు రంధ్రం చేయడం, గ్యాస్ కట్టర్‌తో షట్టర్ కట్ చేయడం చూసి ఇది ఒక ప్రణాళికా మాదిరిగా అనిపిస్తోందని అధికారులు పేర్కొన్నారు.ఉత్తరప్రదేశ్ ముఠాపై అనుమానాలు దొంగతనానికి పాల్పడిందిగా భావిస్తున్న ముఠా యూపీకి చెందిన ఐదుగురు వ్యక్తులదిగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ వారి హదావుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే వారిని పట్టుకునేందుకు ప్రత్యేక గాలింపు బృందాలు ఏర్పాటయ్యాయి.ఈ ఘటన నేపథ్యంలో నగల దుకాణాల యజమానులు భయాందోళనకు గురయ్యారు.ఎన్ని భద్రతా చర్యలు తీసుకున్నా ఈ తరహా చోరీలు జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది.పోలీసులు ఈ కేసును త్వరగా చేధించి నిందితులను అరెస్ట్ చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాని మోదీ ట్వీట్



**జూలై21**,భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. సోమవారం రాత్రి ఆయన తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు సమర్పించారు.తాజాగా రాష్ట్రపతి ఆ లేఖను ఆమోదిస్తూ వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు.రాజ్యాంగంలోని 67(ఎ) అధికరణ ప్రకారం,ఈరాజీనామా తక్షణమే చట్టబద్ధంగా అమలులోకి వస్తుంది.ఆరోగ్యమే ముఖ్యమన్న ధన్‌ఖడ్ తన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే,వైద్యుల సలహా మేరకు ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమైన తనకు ఇప్పుడు స్వయం సంరక్షణ అవసరమని భావించినట్లు తెలుస్తోంది.భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన రాజీనామాను ఆమోదించినట్లు అధికారికంగా ప్రకటించారు. రాష్ట్రపతి సంతకం చేసిన లేఖను హోంశాఖకు పంపించడంతో రాజీనామా వెంటనే అమలులోకి వచ్చింది. ఈమేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం కూడా అధికారిక లేఖను విడుదల చేసింది.ప్రధాని మోదీ స్పందన ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.ధన్‌ఖడ్ గారు ఉపరాష్ట్రపతి హోదాలోనే కాకుండా,తన రాజకీయ జీవితం అంతటా దేశానికి అంకిత భావంతో సేవలందించారు.ఆయనకు మంచి ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నా'అనిమోదీ ట్వీట్ చేశారు.ఆయన పోస్ట్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వైరల్ అయింది.పదవీకాలం ఇంకా ఉండగానే తప్పుకోవడంపై చర్చ ఇంకా దాదాపు రెండు సంవత్సరాల కాలం మిగిలి ఉండగానే ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.2022లో ఎన్డీయే తరవున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలోకి దిగిన ధన్‌ఖడ్, విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయాన్ని సాధించి రాజ్యసభ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.710 ఓట్లలో 528 ఓట్లు గెలుచుకుని,1997 తర్వాత అత్యధిక మెజారిటీతో ఉపరాష్ట్రపతిగా మాత్రమే కాకుండా, పలు నియామకాల్లో ఆయన చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తు చేసుకున్నారు.గెలిచిన ఉపరాష్ట్రపతిగా రికార్డులకెక్కారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD

## అమరావతి నిర్మాణంపై మంత్రి నారాయణ కీలక ప్రకట!

**జూలై21,ఆంధ్రప్రదేశ్ రాజధాని** అమరావతి నిర్మాణం మూడేళ్లలో పూర్తిచేసే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి కానున్నాయని తెలిపారు.సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించగా,మంత్రులు,న్యాయమూర్తులు,




ముఖ్య కార్యదర్శులు,అధికారులు తదితరుల కోసం బంగ్లాలు,క్వార్టర్లు నిర్మిస్తున్న పనులను ఆయన సమీక్షించారు. టెండర్లు, కాంట్రాక్టర్లవివరాలు, పనివేగం, కార్మికుల సంఖ్యవంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఫ్లాట్లు,బంగ్లాలు,ట్రంక్ రోడ్ల నిర్మాణం అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఏఐఎస్ అధికారులు,నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల కోసం టవర్స్,ఫ్లాట్లు,బంగ్లాల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు.మొత్తం 12 టవర్లలో 288 ఫ్లాట్లు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం,6టవర్లలో144 ఫ్లాట్లు ఏఐఎస్ అధికారుల కోసం నిర్మిస్తున్నారు.అదేవిధంగా,సెక్రటరీలు,జడ్జిలు,ప్రిన్సిపల్ సెక్రటరీలు,గ్రూప్‌డి ఉద్యోగుల కోసం అనేక టవర్లలో వేలాది ఫ్లాట్లు నిర్మాణంలో ఉన్నాయి.హ్యాపీనెస్ట్‌లో 1200 ఫ్లాట్లు నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాల్లో చాలా భాగం ఈ ఏడాది డిసెంబరులో, మిగతావి వచ్చే ఏడాది మార్చిలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.ఐకానిక్ భవనాల నిర్మాణానికి సంబంధించి తుది చర్చలు జరుగుతున్నాయనీ,త్వరలో ప్రారంభమవుతాయనీ వెల్లడించారు.భూకేటాయింపు,ల్యాండ్ పూలింగ్‌పై ప్రగతి ఇప్పటివరకు అమరావతిలో 72సంస్థలకు భూములు కేటాయించామని,వాటిలో మెజారిటీ సంస్థలు డిసెంబర్ నాటికి నిర్మాణాలు ప్రారంభిస్తాయని మంత్రి చెప్పారు. వీటికి సంబంధించిన అగ్రిమెంట్లు స్వయంగా సీఎం చంద్రబాబు ఏర్పాటుచేసిన సమావేశాల్లో చేయబడ్డాయని తెలిపారు.రెండో దశ ల్యాండ్ పూలింగ్‌పై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.భవిష్యత్తులో అమరావతిని అభివృద్ధి చేసిన విధంగా ప్రభుత్వం ప్రతిదశలో తగిన చర్యలు తీసుకుంటుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## నిమిష ప్రియను రక్షించే ప్రయత్నం చేస్తున్నా: కేఏ పాల్




**జూలై21**,యెమెన్‌లో హత్యకు సంబంధించి నిందితురాలిగా భావించబడుతున్న కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియ ప్రస్తుతం అక్కడి జైలులో ఉన్న సంగతి తెలిసిందే.ఈ కేసు అంతర్జాతీయంగా తీవ్ర సంచలనంగా మారింది. నిమిష ప్రియకు యెమెన్ కోర్టు మరణశిక్ష విధించడంతో ఆమె రక్షణ కోసం భారతదేశం లోపల, వెలుపల ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.కేఏ పాల్ స్పందన-విడుదల సమీపంలో ఉంది.ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ కేఏపాల్ ఈఅంశంపై ఎక్స్ వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిగ్‌బ్రేకింగ్ న్యూస్ -యెమెన్ జైలులోని భారతీయ నర్సు నిమిష ప్రియ విడుదల కాబోతోంది" అని ట్వీట్ చేశారు. ఆమెను విడుదల చేయించేందుకు తాను కృషి చేస్తున్నానని,ఈ విషయంలోత్వరలో సానుకూల పరిణామం వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.యెమెన్ అధికారుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన లేదు కేఏపాల్ చేసిన ప్రకటన నిమిష ప్రియ కుటుంబ సభ్యుల్లో,కొంత ఉత్సాహాన్ని రేకెత్తించినప్పటికీ,యెమెన్ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఆధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.ఇది ఇంకా అటు భారత విదేశాంగ శాఖకు,ఇటు కుటుంబానికి కూడా స్పష్టత ఇవ్వని అంశంగా మిగిలింది.కేంద్ర ప్రభుత్వం కృషి కొనసాగిస్తూనే ఉంది.నిమిష ప్రియను రక్షించేందుకు భారత ప్రభుత్వం యెమెన్ అధికారులతో నేరుగా సంప్రదింపులు జరుపుతోంది.విదేశాంగ శాఖ ఆమె కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని,న్యాయపరమైన మద్దతుతో పాటు దౌత్యపరమైన చర్చలు కూడా కొనసాగిస్తోంది.

## ఫిట్‌గా ఉండాలంటే శారీరక శ్రమ అవసరమన్న ధోనీ



**జూలై21**,టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మరోసారి తన నిశితమైన ఆలోచనలతో అభిమానులను ఆకట్టుకున్నాడు. రాంచీలో జరిగిన ఒప్రైవేట్ ఈవెంట్‌లో పాల్గొన్న ధోనీ,భారతీయుల ఫిట్‌నెస్‌పై తన అభిప్రాయాలను వెల్లడించాడు.అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ ధోనీ తన ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటూఐపీఎల్‌లోఆడుతున్నాడు.శారీరక శ్రమను ప్రోత్సహించాలి మన శరీరంఆరోగ్యంగా ఉండాలంటే శారీరకశ్రమ ఎంతో అవసరం,అని ధోనీఅన్నారు.రోజువారీ జీవితంలో శ్రమించే అవకాశం తగ్గిపోతుండడంతో,ప్రజలు తమ వయసు కంటే తక్కువ వయసు ఉన్నట్లుగా భావిస్తున్నారని,దీనివల్ల శారీరక శ్రమ తగ్గిపోతోందని అన్నాడు. వ్యక్తిగతంగా తన ఫిట్‌నెస్‌ను నిలబెట్టుకోవడానికి ఇంట్లోనే సాధన చేస్తున్నానని ధోనీ తెలిపారు.తన కుమార్తెకూ క్రీడల పట్ల ఆసక్తి లేదు ధోనీ తన కుటుంబ విషయాలను పంచుకుంటూ, తన కుమార్తె క్రీడలపట్ల ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఆమె శారీరకంగా శ్రమించదని నేనే చెబుతున్నాను. అదే పరిస్థితి అనేక పిల్లల్లో ఉంది,"అని ధోనీ వ్యాఖ్యానించారు. పిల్లలందరికీ వ్యాయామం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు.

## నేడు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకోండి.పోలీసుల సూచన




**జూలై21,హైదరాబాద్** వాసులకు, ముఖ్యంగా ఐటీ కంపెనీలకు, సైబరాబాద్ పోలీసులు మంగళవారం ఓ ముఖ్య సూచనను జారీ చేశారు. గత రెండు మూడు రోజులుగా నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.వాతావరణ కేంద్రం హెచ్చరిక తెలంగాణ వాతావరణ విభాగం తెలిపిన మేరకు, మంగళవారం కూడా హైదరాబాద్‌లో ఉధృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే నగరంలోని అనేక ప్రాంతాల్లో నీటి నిల్వలు, ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూసేందుకు ముందస్తు చర్యగా పోలీసులు ఈ సూచన చేశారు.ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు ట్రాఫిక్ భారాన్ని తగ్గించేందుకు, అలాగే ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, మంగళవారం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని పాటించండి" అని సైబరాబాద్ పోలీసులు ట్వీట్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఐటీ కంపెనీలు దీనిని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.జాగ్రత్తలు పాటించాలి వర్షాల కారణంగా రహదారులపై నీరు నిలిచే అవకాశం ఉన్నందున, బయటకు వెళ్లే అవసరం ఉంటే ప్రణాళికాబద్ధంగా ప్రయాణించాలంటూ పోలీసులు సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుంటూ, అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం ప్రశంసనీయం.

## విఫా టైఫూన్తో చైనాలో స్తంభించిన జనజీవనం

**జూలై21,ఇది సబాడ్డింగ్:** ఒళ్లు గగుర్పొడిచే వీడియోలు దక్షిణ చైనాతీరంలో టైఫూన్ విఫా బీభత్సం సృష్టించింది.వీటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. నల్లటి తుఫాను మేఘాలతో దూసుకొచ్చిన ఈ టైఫూన్ హైనాన్ ద్వీపం, గ్వాంగ్జాంగ్ ప్రావిన్స్లనుతీవ్రంగా ప్రభావితం చేసింది. ఆదివారం హాంకాంగ్ను తాకిని నిఫా, సోమవారం చైనా దక్షిణ ప్రాంతాలను పూర్తిగా చుట్టుముట్టింది. భయానక దృశ్యాలు దక్షిణ చైనాతీరంలో టైఫూన్ విఫా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వీచింది.టైఫూన్ విఫా ప్రభావం: భారీ వర్షాలు, వరదలు, ప్రజలు భయభ్రాంతులకు గురి దీని ప్రభావంతో తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికి వదలిది ఇళ్లు, భవనాలు ఈ తుఫాను ధాటికి దెబ్బతిన్నాయి. స్తంభంచిపోయిన జనజీవనం భారీ గాలులు, వర్షాల కారణంగా విమాన సర్వీసులను రద్దు చేశారు. రైళ్లు, పెర్రీసేవలు కూడా నిలిచిపోయాయి. గ్యాంగ్డాంగ్ ప్రావిన్స్ లో కూడా విద్యుద్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. స్కూళ్లు, కళాశాలలు, వాణిజ్య సంస్థలను మూసివేసి అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇటీవల థాయ్లాండ్, మయన్మార్, పాకిస్థాన్లలో భూకంపాలు సంభవించాయి. చైనాలో కూడా ఇటీవల భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. టైఫూన్ విఫాతో చైనా ప్రజలు అత్యంత భయభీతులకు గురవుతున్నారు. హఠాత్తుగా ఈదురుగాలులలో అంతా నల్లటి మేఘాలతో చీకటి అలుముకోవడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం రావడంతో ఏం జరుగుతుందో తెలియని అయోమయస్థితిలో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు.

# భారత క్రికెట్ దిగ్గజానికి అరుదైన గౌరవం!

**ఇంగ్లండ్‌లో :** భారత మాజీ క్రికెటర్ ఫరూఖ్ ఇంజనీర్‌కు గౌరవం దక్కింది. నాలుగో టెస్టు సందర్భంగా ఈ ఘనత ప్రకటించారు. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డ్ మైదానంలో ఒక స్టాండ్‌కు ఫరూఖ్ పేరు ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని ల్యాంక్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్ అధికారికంగా వెల్లడిం చింది.



ల్యాంక్‌షైర్ జట్టులో ఫరూఖ్ దాదాపు పది సంవత్సరాలు క్రికెట్ ఆడారు. 1968 నుంచి 1976 మధ్యలో 175 మ్యాచ్‌ల్లో పాల్గొన్నారు. 5,942 పరుగులు చేసిన ఆయన, వికెట్ కీపర్‌గా 429 క్యాచులు పట్టారు. పైగా, 35 స్టంపింగ్‌లు చేసి తన ప్రత్యేకతను చాటారు. క్లబ్ విజయంలో కీలక పాత్ర ల్యాంక్‌షైర్ తరఫున నాలుగు సార్లు జిల్లెట్ కప్‌ను గెలుచుకోవడంలో ఫరూఖ్ పాత్ర ప్రధానమైనది. బ్యాటింగ్‌తో పాటు వికెట్ కీపింగ్‌లోనూ అతని నైపుణ్యం టీమ్‌కు ఊపునిచ్చింది. ఈ సేవలకు గుర్తుగా స్టాండ్‌కు ఆయన పేరును పెట్టాలని క్లబ్ నిర్ణయించింది. ఫరూఖ్‌తో పాటు వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు క్లైవ్ లాయిడ్ పేరు కూడా మరో స్టాండ్‌కు ఇవ్వనున్నారు. లాయిడ్ దాదాపు రెండు దశాబ్దాలు ల్యాంక్‌షైర్ తరఫున ఆడారు. క్లబ్ క్రికెట్ అభివృద్ధిలో ఈ ఇద్దరూ కీలకంగా వ్యవహరించారని క్లబ్ పేర్కొంది. క్లబ్ ప్రకటనలో భావోద్వేగం ఫరూఖ్, లాయిడ్‌లు మా క్లబ్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. వారిద్దరూ ఈ గౌరవానికి అర్హులు. వారి పేర్లతో స్టాండ్స్ ఏర్పాటు చేయడం మాకు గౌరవం" అని క్లబ్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భారత క్రికెట్ అభిమానులు ఈ గౌరవాన్ని హర్షంగా స్వీకరించారు. విదేశాల్లోనూ భారత క్రికెటర్లకు ఇలా గుర్తింపు రావడం దేశానికే గర్వ కారణంగా మారింది. ఫరూఖ్ ఇంజనీర్ పేరు స్టాండ్‌పై వెలుగుచూస్తుండడం గొప్ప సందర్భంగా భావిస్తున్నారు.

# డబ్ల్యూసీఎల్ మ్యాచ్ రద్దు కావడంపై పాక్ మాజీ క్రికెటర్ ఆగ్రహం

**ప్రస్తుత వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో** పాకిస్థాన్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను భారత జట్టు బహిష్కరించడంతో వివాదం చెలరేగింది. ఆది వారం జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో, ఈ నిర్ణయం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. పాక్ మాజీ ఆటగాడు సల్మాన్ భట్ తీవ్రంగా మండిపాటు ఈ పరిణామంపై పాక్ మాజీ క్రికెటర్ సల్మాన్ భట్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, భారత జట్టు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టాడు. తన యూట్యూబ్ చానెల్‌లో మాట్లాడుతూ ఐసీసీ ఈవెంట్‌లో రెండు జట్లు తలపడనున్నప్పుడు కూడా ఇదే వైఖరిని కొనసాగిస్తామని భారత్ హామీ ఇవ్వాలని కోరాడు. ప్రపంచం మొత్తం వారి గురించి మాట్లాడుకుంటోంది. వారు క్రికెట్‌కు, అభిమానులకు ఏం సందేశం పంపారు? మీరు ఏమి చూపించడానికి ప్రయత్నిస్తున్నారు? మీరు ఏమి నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారు? ఇప్పుడు ప్రపంచ కప్‌లో ఆడకండి ఏ ఐసీసీ టోర్నమెంట్‌లోనూ మాకు వ్యతిరేకంగా ఆడకండి. ఈ విషయమై భారత్ ఒక వాగ్దానం చేయాలి. ఏ స్థాయిలో లేదా



టోర్నమెంట్‌లో మాపై ఆడకండి. ఒలింపిక్స్‌లో కూడా. ఇది మనస్తత్వ సమస్య, వ్యక్తిగత నిర్ణయం కాదు" ఈ మనస్తత్వం ఏమిటి? నాకైతే అర్థం కాలేదు. ఈ నిర్ణయం ఎవరు తీసుకుంటున్నారో? ఆడకూడదని నిర్ణయించు కున్న ఆ 45 మంది. వారి కారణంగా ఆడాలనే మనస్తత్వం ఉన్న ఇతరులు కూడా ఒత్తిడికి గుర య్యారు" అని భట్ అన్నాడు. యువరాజ్ నేతృ త్వంలోని జట్టు బహిష్కరణపై చర్చ ఈ బహి ష్కరణ నిర్ణయం యువరాజ్ సింగ్ నేతృ త్వంలోని ఇండియా ఛాంపియన్స్ జట్టు తీసు కున్నదని తెలుస్తోంది. బహిష్కరణకు రాజకీయ లేదా భద్రతా కారణాలేమైనా ఉండొచ్చు, కానీ ఆటగాళ్లుగా తమ నైతిక బాధ్యతను గుర్తించి నిర్ణయం తీసుకోవాలని పలువురు వ్యాఖ్యా నిస్తున్నారు.

# హ్యాకర్ల దెబ్బకు అంధకారంలో 700 మంది ఉద్యోగుల భవిత

**ఇటీవలకాలంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు.** వీరిని అదుపుచేసేందుకు అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా



ఆశించిన ప్రయోజనాలు కనిపించడం లేదు. ఎంతో కష్టపడి, పొదుపు చేసుకున్న సొమ్మును క్షణాల్లో మాయం చేస్తారు. మన డేటాను కూడా క్షణాల్లోనే వారి అధీనంలోకి వెళ్లిపోతాయి. తాజాగా బ్రిటన్లో హ్యాకర్ల దెబ్బలకు ఏకంగా ఓ కంపెనీయే మూతపడింది. దీంతో ఈ కంపెనీ ఉద్యోగులు రోడ్డున పడ్డారు. 158 సంవత్సరాలుగా కొనసాగుతున్న కంపెనీ హ్యాకర్లు దెబ్బకొట్టారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. యూకేలోని కేఎన్పీ లాజిస్టిక్స్ అనే కంపెనీ గత 158 ఏళ్ల నుంచి రవాణారంగంలో వ్యాపారం చేస్తోంది. ఈ సంస్థకు దాదాపు 500 లారీలు ఉన్నాయి. వీటినిది నైట్స్ ఆఫ్ ఓల్డ్ అనే బ్రాండ్ కింద నడుపుతోంది. సంస్థకు సంబంధించిన అని నియమాలను కచ్చితంగా పాటిస్తుంది. అంతేకాదు సైబర్ అటాక్ బీమా కూడా తీసుకుంది. అయినా హ్యాకర్ల దాడికి గురైంది.. ఆకిర గ్యాంగ్ హ్యాకర్ల రాన్సమ్వర్ సైబర్ అటాక్కు గురైంది. ఈ ముఠా కేఎన్పీ సిస్టమ్స్ లోని అనధికారికంగా ప్రవేశించింది. అక్కడ ఆ కంపెనీ డేటాను ఎన్క్రిప్ట్ ఫార్మాట్లోకి మార్చింది. ఉద్యోగులకు రాని యాక్సెస్ లేకుండా చేసింది. మళ్లీ తిరిగి డేటాను పొందాలంటే కొంత మొత్తం చెల్లించాలంటూ డిమాండ్ చేసింది. దాదాపు 58కోట్లు అడిగినట్లుగా సమాచారం. సొమ్ము చెల్లించలేక కంపెనీ మూత కేఎన్పీ అంత సొమ్ము చెల్లించలేని స్థితిలో ఉండటంతో డేటా మొత్తం కోల్పోయింది. చివరికీ కంపెనీ పూర్తిగా మూతబడింది. గతంలో కూడా యూకేకు చెందిన కోఆప్, హో రోడ్స్, ఎం అండ్ ఎస్ కూడా ఇలాంటి సైబర్ దాడులకే గురయ్యాయి. కేఎన్పీ కంపెనీకి జరిగిన ఘటనపై నేషనల్ సైబర్ సెక్యూరిటీ సెంటర్ సీఈవో రిచర్డ్ హోర్నే స్పందించారు. మన వ్యాపారాలు సురక్షితంగా ఉండాలంటే సిస్టమ్స్ ను మరింత సురక్షితంగా మార్చే ఆర్గనైజేషన్లు కావాలన్నారు. అలాగే కంపెనీలో ఉద్యోగుల లాగిన్ పాస్వర్డ్ ద్వారానే హ్యాకర్లు సిస్టమ్స్ లోకి ప్రవేశించారని కేఎన్ పీ డైరెక్టర్ పాల్ అబాట్ అన్నారు.

# సన్ ఆఫ్ సర్దార్ 2 నుంచి కొత్త ట్రైలర్ రిలీజ్

**బాలీవుడ్ స్టార్ :** నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2 ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పంజాబీ చిత్రాల దర్శకుడిగా పేరుగాంచిన విజయ్ కుమార్ అరోరా ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన తనదైన శైలిలో కామెడీ, యాక్షన్, ఎమోషన్స్‌ను పండించడంలో దిట్ట అని పేరుంది. ఈ సినిమాలో అజయ్ దేవ్‌గణ్‌కు జోడీగా యువ నటి మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ ఇప్పటికే తన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొంది, స్టార్ హీరోయిన్ రేసులో దూసుకుపోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్ ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. మర్యాద రామన్న రీమేక్‌కు సీక్వెల్ సన్ ఆఫ్ సర్దార్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ ఫ్రాంచైజీ, నిజానికి తెలుగులో ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రం మర్యాద రామన్న కు హిందీ రీమేక్. 2012లో విడుదలైన సన్ ఆఫ్ సర్దార్ లో కూడా అజయ్ దేవ్‌గణ్ హీరోగా నటించారు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు అదే సినిమాకు సీక్వెల్‌గా సన్ ఆఫ్ సర్దార్



2 అంటూ మేకర్స్ ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సీక్వెల్స్ ఎప్పుడూ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తాయి, మరీ ముఖ్యంగా "మర్యాద రామన్న వంటి విజయవంతమైన చిత్రానికి సీక్వెల్ అనగానే సహజంగానే అంచనాలు పెరుగుతాయి. ఈసారి కథ, కథనం ఎలా ఉండబోతున్నాయి అనేది ఉత్కంఠను రేపుతోంది విడుదల తేదీలో మార్పు, కొత్త ట్రైలర్ విడుదల సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే ఊపందుకున్నాయి. మేకర్స్ ఇప్పటికే సినిమా నుంచి ఫస్ట్‌లుక్‌తో పాటు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. అజయ్ దేవ్‌గణ్ మార్క్ కామెడీ, యాక్షన్, అలాగే మృణాల్ ఠాకూర్ గ్లామర్ ఈ ట్రైలర్‌లో ఆకట్టుకున్నాయి. మొదట ఈ సినిమాను జూలై 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే, కొన్ని అనుకోని కారణాల వల్ల, సినిమా విడుదల తేదీని వారం రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో, ఈ చిత్రం ఇప్పుడు జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా, మేకర్స్ సినిమా నుంచి కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కొత్త ట్రైలర్‌కు దుజా అనే పేరు పెట్టారు. "దుజ్జా ట్రైలర్ సినిమాలోని మరిన్ని ఆసక్తికరమైన సన్నివేశాలను, ముఖ్యంగా అజయ్ దేవ్‌గణ్ కామెడీ టైమింగ్‌ను హైలైట్ చేస్తూ, సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ కొత్త ట్రైలర్ సినిమాకు మరింత హైప్ తీసుకొచ్చింది. జూలై 31న ఈ చిత్రం ఎలా ఉండబోతుందో చూడాలి.

# డొనాల్డ్ ట్రంప్‌తో నాకు చేదు అనుభవం ఎదురైంది.. నటి మారియా

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో

**జూలై 22 :** ఓ రాత్రి తనకు చేదు అనుభవం ఎదురైందని నటి మారియా ఫార్మర్ వెల్లడించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ కార్యాలయంలో ఒక రోజు రాత్రి ట్రంప్ తనను అదోలా చూశారని ఆమె ఆరోపించారు. ఎప్‌స్టీన్‌తో కలిసి పనిచేసేం



దుకు సిద్ధపడ్డ సమయంలో ఒక రాత్రి ట్రంప్ తనకు ఆయన ఫోన్ చేశారని మారియా చెప్పారు. అర్జెం టుగా ఆఫీస్‌కు రమ్మనడంతో నైట్ డ్రెస్‌లోనే తాను ఆయన దగ్గం"కు వెళ్లానని మారియా చెప్పారు. అప్పటికే ఎప్‌స్టీన్ కార్యాల యంలో ఉన్న ట్రంప్ తన శరీరాన్ని అదోలా చూశారని, తాను షార్ట్స్ ధరించడంతో కాళ్లవైపే చూస్తూ ఉండిపోయారని చెప్పారు. ఈ ఘటన 1995లో జరిగిందని, అప్పుడు తన వయసు 20 ఏళ్లు ఉంటుందని మారియా తెలిపారు. ట్రంప్ తన కాళ్లవైపే చూ స్తుండగా అక్కడికి వచ్చిన ఎప్‌స్టీన్ అది చూసి.. నోనో.. ఆమె నీకోసం కాదు అని ట్రంప్‌తో చెప్పారని తెలిపారు. కాగా జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు రేపు తోంది. ఈ కుంభకోణానికి సంబంధించిన ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల చేయాలని అమెరికావ్యాప్తంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి మారియా ఫార్మర్ 1996లోనే ఎప్ స్టీన్, మ్యాక్స్‌వెల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. వారు సెక్స్ ట్రాఫికింగ్ చేస్తున్నారని మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు ఏకంగా డొనాల్డ్ ట్రంప్‌పై ఆరోపణలు చేశారు. మారియా ఆరోపణలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. ఎప్‌స్టీన్‌తో స్నేహాన్ని ట్రంప్ వదిలేసి చాలాకాలం అవుతోందని పేర్కొంది. ట్రంప్ ఏనాడూ ఎప్‌స్టీన్ ఆఫీస్‌కు వెళ్లలేదని వైట్‌హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ స్టీవెన్ వెల్లడించారు. మ్యాక్స్‌వెల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. వారు సెక్స్ ట్రాఫికింగ్ చేస్తున్నారని మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు ఏకంగా డొనాల్డ్ ట్రంప్‌పై ఆరోపణలు చేశారు. మారియా ఆరోపణలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. ఎప్‌స్టీన్‌తో స్నేహాన్ని ట్రంప్ వదిలేసి చాలాకాలం అవుతోందని పేర్కొంది. ట్రంప్ ఏనాడూ ఎప్‌స్టీన్ ఆఫీస్‌కు వెళ్లలేదని వైట్‌హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ స్టీవెన్ వెల్లడించారు.

# పాఠశాలపై కూలిన విమానం.. 20 మంది విద్యార్థుల దుర్మరణం

**బంగ్లాదేశంలో :** జరిగిన విమాన ప్రమాదం లో 20 మంది విద్యార్థులు మరణించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన శిక్షణ విమానం ఢాకాలోని ఓ పాఠశాల పై కూలింది. ఈ ప్రమాదంలో 20 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు పైలెట్ ఉన్నట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. నిన్న అనగా సోమవారం చైనాలో తయారు చేసిన శిక్షణా విమానం ఎఫ్7 జీబీఐ జెట్ టేకాఫ్‌అ యిన కొద్దిసేపటికి పైలెట్ నియంత్రణ కోల్పోయారు. ఫలితంగా మరో 8 నిమిషాల్లోనే గగనతలం నుంచి నేరుగా స్టోన్ స్కూల్ అండ్ కాలేజీ క్యాంపస్పై ఫైటర్ జెట్ కుప్పకూలినట్లు అధికారులు తెలిపారు. కొనసాగుతున్న సహాయక చర్యలు ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపు చేశారు. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు సంబంధిత అధికారులు చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం కాగా ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మరణించగా, 171మందికిపైగా గాయపడ్డారని అధికారులు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగాయని, పరిసరాల్లో పెద్ద ఎత్తున పొగ అలుముకుందని స్థానికులు తెలిపారు. ఆగ్నికీలలు వ్యాపించడంతో పాఠశాలలోని విద్యార్థులు పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. ఈ విద్యాసంస్థలు ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకూ సుమారు 2వేలమంది విద్యార్థులు ఉంటారని తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండడంతో పలువురిలో ఆందోళన పెరుగుతున్నది. ఇక్కడ తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. బంగ్లా తాత్కాలిక సారధి మహమ్మద్ యూనస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జాతీయ సంతాపదినంగా ప్రకటించారు. ఎక్స్ వేదికగా యూనస్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు జరిగిన నష్టం పూడ్చలేనిదని ఆవేదనను చెందారు. ప్రమాదంపై వైమానిక దళం ఉన్నతస్థాయి దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ఇటీవల తరచూ విమానప్రమాదలు చోటు చేసుకుంటున్నాయి. భారతదేశంలో అహ్మదాబాద్ దుర్ఘటన విషాదం మరవకముందే ఈ ఘటన జరగడం పలువురిని ఆందోళన పరుస్తున్నది. విమాన ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు.



# అవతార్ 3 నుండి బిగ్ అప్డేట్!

**హాలీవుడ్ :** సంచలనం జేమ్స్ కామెరూన్ సృష్టించిన విజువల్ వండర్ "అవతార్ ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే. పండోరా అనే కల్పిత గ్రహాన్ని, అందులోని ప్రకృతి అందాలను కళ్లు చెదిరే విజువల్ ఎఫెక్ట్స్‌తో తీర్చిదిద్ది ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులను ఆకట్టుకున్నారు జేమ్స్. ఆ తర్వాత అవతార్: ది వే ఆఫ్ వాటర్‌తో మరో అద్భుతమైన అనుభూతిని అందించారు. ఇప్పుడు, ఈ సిరీస్‌లో మూడో భాగాన్ని పంచభూతాలలో ఒకటైన అగ్ని నేపథ్యంతో అవతార్: ఫైర్ అండ్ యాష్ గా రూపొందిస్తున్నారు. గత రెండు చిత్రాలతో పోలిస్తే పార్ట్ 3 మరింత ఆసక్తికరంగా ఉంటుందని దర్శకుడు జేమ్స్ కామెరూన్ మొదటి నుంచీ చెబుతూ వస్తున్నారు. ఈ సినిమా ఈ డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో, తాజాగా ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. అవతార్ 3 ట్రైలర్‌ను ఎక్స్‌క్లూజివ్‌గా మరో రెండు రోజుల్లో విడుదల కానున్నది ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్ ప్రదర్శించే థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా హాలీవుడ్ సినీ లవర్స్ ఆనందంతో వుతున్నారు. పార్ట్ 3 లో కొత్త విలన్లు, భిన్నమైన పోరాటాలు! ఇప్పటివరకు చూసిన రెండు అవతార్ చిత్రాలతో పోలిస్తే అవతార్ 3 ఎంతో ప్రత్యేకంగా ఉండనుంది. తొలి రెండు భాగాలలో జేక్ కుటుంబం మానవ ప్రపంచంతో పోరాటం చేసింది. కానీ పార్ట్ 3లో కథనం పూర్తిగా మారుతుంది. ఇందులో కొత్త విలన్లు పుట్టుకొస్తారు. యాష్ ప్రపంచంలోని జేక్ కుటుంబం పోరాటం చేస్తుంది. మొదటి పార్ట్‌లో భూమి నేపథ్యం, రెండో భాగంలో సముద్రం నేపథ్యం ఉండగా, ఇప్పుడు మూడో భాగంలో చంద్రుడిపై జరిగే యుద్ధాన్ని చూడబోతున్నాం. ఈ సిని మాను కూడా ప్రేక్షకులు తప్పకుండా ఆస్వాదిస్తారని నమ్ముతున్నానని డైరెక్టర్ జేమ్స్ కామె రూన్ ఈ మధ్య స్వయంగా వెల్లడించడం విశేషం. ఈ అప్‌డేట్స్ అవతార్ : ఫైర్ అండ్ యాష్‌పై అం చనాల ను మరింత పెంచాయి. అవతార్ 3 ఈ ఏడాది డిసెంబర్ 19న, అవతార్ 4 2029లో, చివ రిగా రానున్న అవతార్ 5 డిసెంబర్ 2031లో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం గతంలోనే ప్రకటించింది.

# రామకృష్ణ నాట్యమండలి స్వర్ణోత్సవ వేడుకలు కళారంగానికి స్ఫూర్తిదాయకం

**విజయవాడ :** ఒక పౌరాణిక నాటక సంస్థ 50 వసంతాలు పూర్తి చేసుకోవడం అపూర్వమైనటువంటి విషయమని మచిలీపట్నం పురపాలక సంస్థ చైర్మన్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. రామకృష్ణ నాట్య



మండలి స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలి 50 వసంతాల వేడుక సందర్భంగా ఐదుగురికి విశిష్ట కళా సేవక్ పురస్కారాలను" బహుకరించి సత్కరించారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ విడియాల చక్రవర్తికి (జంధ్యాల రాధాకృష్ణ స్మారక పురస్కారం), ప్రముఖ హార్మోనిస్టు కె. పరబ్రహ్మాచారికి ( గుత్తి కొండ కోటేశ్వరరావు స్మారక పురస్కారం), విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఘనాపాటికి (ఆధ్యాత్మిక వేత్త జొన్నలగడ్డ సుబ్రహ్మణ్య శాస్త్రి స్మారక పురస్కారం), ప్రముఖ గాయని వై. రాధికా సుబ్రహ్మణ్యం కు (అయినంపూడి వెంకటేశ్వరరావు స్మారక పురస్కారం) ప్రముఖ రంగస్థలం నటులు పుప్పాల వీరాంజనేయులు కు ( డి.వి. సుబ్బారావు స్మారక పురస్కారం) బహుకరించి సత్కరించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన వేడుకలు : ఆయన జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మచిలీపట్టణం కవులు, కళాకారులకు పుట్టినిల్లు అన్నారు. 50 వసంతాలుగా మన సంస్క తిని పరిరక్షిస్తున్న గొప్ప కళాకారుడు సమస్త నిర్వాహకులు జగన్మోహన్రావు అని ఆయన వ్యాఖ్యానించారు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ సాంస్క తిక వికాసంతోసమాజ వికాసం కలిగిస్తుందని అన్నారు మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టి. పెద్దిరాజు మాట్లాడుతూ మానసిక ఆనందంతోపాటు ఉల్లాసాన్ని ఉత్సా హాన్ని కలిగిస్తూ సామాజిక చైతన్య స్ఫూర్తిని రగిలించినటువంటి రామకృష్ణ నాట్యమండలి కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని కొనియాడుతూ జగన్మోహన్ రావు గారికి శతదా సర్వదా కృతజ్ఞతలు తెలిపారు ప్రముఖ న్యాయవాది సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో రామకృష్ణ నాట్యమండలి చేసిన కార్యక్రమాలు అభినందనీయమని మచిలీపట్నంలో పుట్టిన సంస్థ విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొంగటం అభినందనీయమని అన్నారు. అంకితమైందని చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ కళలు ఆరోగ్యంతో పాటు సామాజిక చైతన్యాన్ని కలిగిస్తాయన్నారు. నాట్యమండలి నిర్వాహకులు జొన్నలగడ్డ జగన్మోహన్రావు మాట్లాడుతూ నా ఉన్నంతవరకు పౌరాణిక నాటకాలు ప్రదర్శిస్తూనే ఉంటానని, నిర్వహిస్తూనే ఉంటానని నేనే కాదు కుటుంబం మొత్తం కళా సేవకే నా ఊపిరి ఉన్నంతవరకు పౌరాణిక నాటకాలు ప్రదర్శిస్తూనే ఉంటానని, నిర్వహిస్తూనే ఉంటానని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఎలా పరిచయం చేయాలి? యాంకరింగ్ స్క్రిప్ట్ సాధారణంగా హృదయపూర్వక స్వాగతం మరియు ఈవెంట్ యొక్క అవలోకనంతో ప్రారంభమవుతుంది. దీని తరువాత ప్రతి ప్రదర్శన లేదా విభాగం యొక్క పరిచయం, ప్రతి ప్రదర్శన తర్వాత ప్రశంసలు లేదా ప్రశంసలు మరియు ప్రేక్షకులను నిమగ్నం చేయడానికి వారితో సంభాషించడం జరుగుతుంది. సంస్కృతి అంటే ఏమిటి? సంస్కృతి అనేది ఒక జనాభాలోని వ్యక్తులు ఎక్కువ లేదా తక్కువ వ్యవస్థీకృతంగా, నేర్చుకున్న లేదా సృష్టించిన అనుభవ ఉత్పన్నాలను కలిగి ఉంటుంది, వీటిలో గత తరాల నుండి, సమకాలీనుల నుండి ప్రసారం చేయబడిన లేదా వ్యక్తుల ద్వారా ఏర్పడిన చిత్రాలు లేదా ఎన్‌కోడ్‌లు మరియు వాటి వివరణలు (అర్థాలు) ఉంటాయి. సంస్క ృతిని మొదట నిర్వచించింది ఎవరు? సంస్క ృతి యొక్క క్లాసిక్ నిర్వచనం అని పిలువబడేది 19వ శతాబ్దపు ఆంగ్ల మానవ శాస్త్రవేత్త ఎడ్వర్డ్ బర్నెట్ టైలర్ తన ప్రిమిటివ్ కల్చర్ (1871) యొక్క మొదటి పేరాలో అందించబడింది:

# ప్రపంచాన్ని ఊపేస్తున్న బౌద్ధ సన్యాసుల లైంగిక సంబంధాలు

**ప్రపంచంలో :** నే బౌద్ధమతానికి ఒక ప్రత్యేకస్థానం ఉంది. ఇటీవల కాలంలో ప్రముఖ బౌద్ధ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా తన వారసుడి ఎంపికపై భారత్, చైనా దేశాలమధ్య మాటల యుద్ధాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో థాయ్లాండ్లో బుద్ధిజంపై సంచలన విషయాలో వెలుగులోకి వస్తున్నాయి. ఆ వివరాలు ఏమిటో మీరే చదవండి.. బుద్ధిజాన్ని అనుసరించే దేశాల్లో థాయ్లాండ్ ఒకటి. ఆ దేశంలో నివసించే బౌద్ధ సన్యాసులకు ఎంతో గౌరవం, ఆదరణ ఉంది. అంతేకాదు రాజకీయంగా, సామాజికంగా వారిదే పై చేయి కూడా. ఇప్పుడు వారి ప్రతిష్ఠకు భంగం కలిగే పలు ఆరోపణలు వారిపై వస్తున్నాయి. ఎవరీ విలావన్ ఎమ్మా వత్?



మిస్ గోల్ఫ్ గా పిలవబడే విలావన్ ఎమ్మా వత్ అనే మహిళ సన్యాసులకు సంబంధించిన సెక్స్ వీడియోలతో కోట్లు సంపాదిస్తుంది. ఈ బండారం బయటపడటంతో అనెల 15వ తేదీన బ్యాంకాక్ సమీపంలో నోంథబురి ప్రావిన్స్ లోని ఆమె లగ్జరీ హోమ్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత నెలలో బ్యాంకాక్ లోని వాట్ ట్రీ థోట్సాథెప్ మఠాధిపతి ప్రాడెప్ వచిరపమోక్ అనే సన్యాసి అదృశ్యం కావడంతో పోలీసులు విచారణ చేపట్టారు. దీనితో ఈ విషయం బయటకు వచ్చింది. దేశవ్యాప్త సంచలన ఘటన విలావన్ ఎమ్మా వత్ దాదాపు 11 మంది సన్యాసులతో శారీరక సంబంధం పెట్టుకుంది. అంతేకాక వారి బలహీన క్షణాలను రహస్యంగా ఫోటోలు తీసి వారిని బ్లాక్మె యిల్ చేసింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీనిపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలకు కారణమైంది. కొన్ని వందల ఏళ్లుగా తపోనిష్టతో కొనసాగుతున్న బౌద్ధమతానికి మచ్చగా మారింది. మఠాలపై ఉన్న గౌరవం పోయింది. బ్లాక్మెయిల్తో కోట్లు దండుకున్న విలావన్ ఎమ్మా వత్ కాగా విలావన్ ఎమ్మా వత్ బౌద్ధ సన్యాసులతో లైంగిక సంబంధాలు కొనసాగించడంతో పాటు ఆమె వారికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను రికార్డు చేసింది. అలా సుమారు 80 వేల వీడియోలు, ఫోటోలు తీసింది. అంతటితో ఆగక వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ రూ. 102కోట్లు దోచుకుంది. కేవలం మూడేళ్ల కాలంలోనే ఇంతగా సంపాదించింది అంటే ఆమె టాలెంట్ ఎంత గొప్పదో ఊహించవచ్చు. పలానవారి వల్ల గర్భవతిని అయ్యాను అంటూ సన్యాసులను నమ్మించడం మాత్రమే కాదు తన బిడ్డకు తండ్రి అతనే అంటూ కొందరిని బ్లాక్మెయిల్ చేసి ఖరీదైన బహుమతులను తీసుకుంది. ఇలా కొన్ని కోట్లను కూడబెట్టింది. థాయ్లాండ్ రాజు సీరియస్ కాగా ఈ ఘటనపై ఆదేశ రాను వజిరలోంగ్ కోర్న్ సీరియస్ అయ్యారు. దీనితో ప్రత్యక్ష చర్యలకు పూనుకున్నారు. ఇందులో భాగంగా తన జన్మది నరోజు వేడుకలకు బౌద్ధ సన్యాసులను ఆహ్వానించకూడదని నిర్ణయించు కున్నారు. అంతేకాదు ఈ మోసంలో ఇరుక్కున్న బౌద్ధ సన్యాసులను తొల గించి, దీనిపై విచారణకు ఆదేశించారు. 227 కఠినమైన నియమాలు ఉన్నాయి. థాయ్లాండ్ పురుషులు తమ జీవితంలో ఒక్కసారైనా సన్యాసు లుగా ఉండాలనే నియమం ఉంది. అలా కొన్ని వారాలు లేదా సంవత్స రాలు కూడా ఉంటుంది. ఈ మఠాధికారులకు 227 కఠినమైన నియమాలు ఉంటాయి. చాలా నిరాడంబరమైన జీవితాన్ని జీవించాలి. ఇహలోక మాలిన్యాలకు దూరంగా ఉండాలి. ఆడంబరాల జోలు అసలు వెళ్లకూడదు. ప్రభుత్వం ఇచ్చే తక్కువ స్టైఫండ్తోనే సాంప్రదాయ భిక్షతో జీవించాలి. విలావన్ ఎమ్మా వత్ చేసిన పనికి దేశంలో బుద్ధిజానికి మాయని మచ్చను తెచ్చిందని ఈ దేశస్తులు మండిపడుతున్నారు.

# నేను ఎప్పుడూ డబ్బు, రికార్డుల కోసం సినిమాలు చేయలేదు



**పవన్ కళ్యాణ్ :** డబ్బు, రికార్డుల కోసం ఎప్పుడూ సినిమాలు చేయలేదు. రికార్డుల కోసం ప్రయత్నమూ చేయలేదు. సగటు మనిషిగా బతుకుదామన్న ఆలోచన తప్ప నాకు ఎలాంటి కోరికలు లేవని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. బీమ్లా నాయక్ చిత్రం విడుదల సమయంలో గత ప్రభుత్వం రూ. 100 ఉన్న టిక్కెట్ ధరని రూ. 10 చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు, ఇప్పుడు హిట్స్ ఫ్లాప్స్ సంబంధం లేకుండా అభిమానులే తనకు అండగా నిలిచారని తెలిపారు. నేను ఇక్కడ ఈ స్థాయిలో నిలబడినా రాజకీయాల్లో పడి లేచినా అందుకు అభిమానులే కారణమన్నారు. ధర్మం కోసం పోరాటం చేసే యోధుడి పాత్ర హరి హర వీరమల్లు. మొఘలుల కాలంలో హిందువుగా బతకాలి అంటే పన్ను కట్టాల్సి వచ్చేది. అలాంటి సమయంలో చత్రపతి శివాజీ మహారాజ్ మాదిరి పోరాటం చేసిన ఓ కల్పిత పాత్ర ఇదని అన్నారు. కృష్ణా నది సమీపంలోని కొల్లూరు వజ్రపు గనుల్లో దొరికిన కోహినూర్ వజ్రం మొఘల్ సుల్తాన్ ల వరకు ఎలా చేరిందనేది చిత్రంలో చూపించినట్టు తెలిపారు. సోమవారం రాత్రి హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన హరిహర వీరమల్లు చిత్ర ప్రీ రిలీజ్ ఫంక్షన్ లో పాల్గొని ప్రసంగించారు. వర్షాల మధ్య వేడుక.. స్నేహపూర్వక రాజకీయాల స్పందన ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ చాలా క్లిష్ట మైన పరిస్థితుల్లో హైదరాబాద్ లో హరిహర వీరమల్లు ఫంక్షన్ చేసుకుంటున్నాం. లక్షలాది మంది మధ్య జరుపుకోవాలని భావించినా వర్షాల కారణంగా వేడుకను శిల్ప కళా వేదికకి పరిమితం చేయాల్సి వచ్చింది. ఇలాంటి వేడుకలు జరుపుకోవాలంటే చాలా ఒత్తిడులు ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో ఈ వేడుకకి అనుమతి ఇచ్చిన శ్రీ రేవంత్ రెడ్డి గారికి, పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు. రాజకీయాల్లోకి వచ్చాక మంచి స్నేహితుడిని సంపాదించుకన్నా. ఆయనే కర్ణాటక మంత్రి శ్రీ ఈశ్వర్ ఖండ్రే గారు. అక్కడి నుంచి ఈ కార్యక్రమానికి వచ్చినందుకు ధన్యవాదాలు. కార్యక్రమానికి హాజరైన ఏపీ పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు, శాసన సభ ఉప సభాపతి శ్రీ రఘురామ కృష్ణంరాజు గారికి ప్రత్యేక ధన్యవాదాలు. నా గుండెల నిండా అభిమానులే ఉన్నారు బీమ్లా నాయక్ చిత్రం విడుదల అయినప్పుడు అందరి సినిమాల టెక్కెట్లు రూ. 100ల్లో ఉంటే నా సినమా టిక్కెట్ రూ. 10, రూ. 15 ఉండేది. ఆ రోజు నేను ఒకటే చెప్పాను మనల్ని ఎవడ్రా ఆపేది అని. ఆ మాట డబ్బు కోసమో, రికార్డుల కోసమో చెప్పలేదు. ధైర్యం కోసం, సాహసం కోసం, న్యాయం కోసం నిలబడ్డాం. నేను ఎప్పుడూ రికార్డుల కోసం ప్రయత్నం చేయలేదు. నేను ఏమీ కోరుకోలేదు. సగటు మనిషిగా బతుకుదామన్న ఆలోచన తప్ప మరొకటి లేదు. నేను ఈ రోజు ఇక్కడ నిల్చున్నాను అంటే కారణం అభిమానులే. పడి లేచి పడి లేచినా దానికి కారణం మీరే. నా దగ్గర ఆయుధాలు లేవు, గూండాలు లేరు. నా గుండెల్లో అభిమానులే ఉన్నారు. వయసు పెరిగినా.. గుండెల్లో చేవ చావలేదు నా మొదటి చిత్రం అక్కడ అమ్మాయి, ఇక్కడ అబ్బాయి. చిత్ర పరిశ్రమకు వచ్చి దాదాపు 30 ఏళ్లు అవుతోంది. వయసు పెరిగింది కానీ, గుండెల్లో చేవ మాత్రం చావలేదు. గబ్బర్ సింగ్ సినిమా సమయంలో ఒక బంపర్ హిట్ కావాలని మహబూబ్ నగర్ జిల్లాకి చెందిన ఒక అభిమాని అడిగాడు. ఆ రోజు నా అభిమానుల కోసం ఒక హిట్ ఉంటే బాగుండు అని భగవంతుడిని కోరుకున్నాను. హరీష్ శంకర్ వల్ల అది తిరిగి వచ్చింది. ఆ సినిమా కూడా క్లిష్టమైన సమయంలోనే తీశా. అంతకు ముందు జానీ సినిమా ఫెయిల్ అయినా అభిమానులు నా వెంటే ఉన్నారు. చిత్ర పరిశ్రమలో అన్ని బంధాలు డబ్బుతో ముడిపడి ఉంటాయి.

# 17 కిలోల బరువు తగ్గిన సర్ఫరాజ్ ఖాన్

**సర్ఫరాజ్ ఖాన్ :** భారత క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ కోసం ఈసారి సెలెక్షన్ తలుపులు తెరవలేదు. ఇంగ్లాండ్ పర్యటన కోసం ఎంపిక చేసిన ఐదు టెస్టుల జట్టులోకి అతడికి అవకాశం దక్కలేదు. అయితే దీనిని నిరాశగా తీసుకోకుండా, అతడు తిరిగి జట్టులోకి రావాలన్న లక్ష్యంతో కృషి మొదలుపెట్టాడు. ఒకటి రెండు కిలోలు కాదు.. సర్ఫరాజ్ తన బరువులో ఏకంగా 17 కిలోల తగ్గింపు సాధించాడు. రెండు నెలల వ్యవధిలోనే ఇది సాధించడం నిజంగా ఆశ్చర్యమే. గతంలో అతడి బరువు 95 కిలోలు కాగా, ఇప్పుడు అది 78 కిలోల వరకు తగ్గినట్టు సమాచారం. ఫిట్‌నెస్ మిషన్ కోసం కఠిన డైట్ బరువు తగ్గాలంటే కేవలం జిమ్ కాదు, డైట్ కూడా కీలకం. ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకున్న సర్ఫరాజ్, ఆహార నియమాలను పూర్తిగా మార్చేశాడు. ఉడికిన కూరగాయలు, ప్రోటీన్‌గా చికెన్ మాత్రమే తీసుకుంటున్నాడట. ఎలాంటి బిర్యానీ, ఫాస్ట్‌ఫుడ్‌లకు అతడు దూరంగా ఉంటున్నాడు. ఫిట్‌నెస్ సాధించిన తర్వాత సర్ఫరాజ్ ఖాన్ తన జిమ్‌లో దిగిన ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఇంత సన్నబడ్డాడా?" అని నెటిజన్లు ఆశ్చర్యంతో కామెంట్లు చేస్తున్నారు. ఆయనకు ఎంతో మంది క్రికెట్ ప్రేమికులు మద్దతు తెలుపుతున్నారు. కోల్‌కతా లీగ్‌లో కూడా ఆకట్టుకున్న ప్రదర్శన ఇటీవల జరిగిన దేశవాళీ టోర్నీలో సర్ఫరాజ్ తన ఆటతీరు ద్వారా మరోసారి నిరూపించుకున్నాడు. ఫిట్‌నెస్‌తో పాటు ఆటలో కూడా మెరుగుపడుతున్నాడన్న సంకేతాలు అందిస్తోంది. తాను ఫిట్‌గా ఉన్నానని, జట్టులోకి తిరిగి రావాలని సర్ఫరాజ్ పరోక్షంగా సెలక్టర్లకు సందేశం పంపిస్తున్నాడు. ఈ పట్టుదలతో అతడు మళ్లీ భారత జట్టులో కనిపించడమే కాదు, నిలకడగా ఆట చూపే అవకాశాలు ఎక్కువ.



# స్పెషల్ ఓపీఎస్ 2 (జియో హాట్ స్టార్) సిరీస్ రివ్యూ!

**బాలీవుడ్‌లో :** ఇటీవల వచ్చిన భారీ వెబ్ సిరీస్‌లలో స్పెషల్ ఓపీఎస్ ఒకటి. కేకే మేనన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సిరీస్‌కు మంచి ఆదరణ లభించింది. ఈ సిరీస్‌కు అనుబంధంగా వచ్చిన స్పెషల్ ఓపీఎస్ 1.5 కూడా ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. తాజాగా స్పెషల్ ఓపీఎస్ 2 అందుబాటులోకి వచ్చింది. ఈ నెల 18వ తేదీ నుంచి 7 ఎపిసోడ్‌లుగా జియో హాట్‌స్టార్‌లో ఇది స్ట్రీమింగ్ అవుతోంది. థాంశం బుడాపెస్ట్‌లో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సులో పాల్గొనేందుకు ఇండియా నుంచి డాక్టర్ పీయూష్ భార్గవ్ (ఆరిఫ్ జకారియా) హాజరవుతాడు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని ఎలా శాసిస్తుందనే అంశంపై ఆయన ఆ సదస్సులో ప్రసంగించి వస్తుండగా, కొందరు దుండగులు ఆయనను కిడ్నాప్ చేస్తారు. తనను ఎవరు కిడ్నాప్ చేశారు? ఎక్కడికి తీసుకువెళ్తున్నారు? అనే విషయాలు పీయూష్ భార్గవ్‌కు అర్థం కావు. మరోవైపు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో అప్పులు తీసుకున్న జిగ్నేష్ లోలాకియా విదేశాలకు పారిపోతాడు. భవిష్యత్తులో తమ అవసరాల కోసం ఆ బ్యాంకులలో డబ్బు దాచుకున్న సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగుతుంటాయి. వారిలో సుబ్రహ్మణ్యం (ప్రకాష్ రాజ్) కూడా ఒకరు. జిగ్నేష్‌ను వెనక్కి తీసుకురావాలని అతను పట్టుబడతాడు. ఈ రెండు సమస్యలను పరిష్కరించే బాధ్యతను రా ఉన్నతాధికారులు హిమ్మత్ సింగ్‌కు అప్పగిస్తారు. కుటుంబపరంగా కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ, హిమ్మత్ సింగ్ తన టీమ్‌తో కలిసి రంగంలోకి దిగుతాడు. శత్రువుల బారి నుంచి పీయూష్ భార్గవ్‌ను కాపాడి తీసుకురావడం, బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టి దేశం విడిచిపోయిన జిగ్నేష్‌ను బంధించి తీసుకురావడం ఆయన ముందున్న సవాళ్లు. వాటిని ఆయన టీమ్ ఎలా ఎదుర్కొందనేది మిగతా కథ. విశ్లేషణ ఆధునిక ప్రపంచాన్ని ఇప్పుడు ఆవరించింది. అన్ని వైపులా అది చాలా వేగంగా విస్తరిస్తోంది. కారణంగా కొన్ని ప్రయోజనాలు పొందడమే కాదు, మరికొన్ని సమస్యలను కూడా ఎదుర్కోవలసి వస్తుంది. ఇదే అంశాన్ని ప్రధానంగా తీసుకుని నీరజ్ పాండే – దీపక్ కింగ్రాణి ఈ కథను తయారు చేసుకున్నారు. ప్రధానమైన ఈ అంశాన్ని హైలైట్ చేస్తూనే, కథాంశం ఏమిటనేది స్పష్టంగా చూపించారు. దేశ భద్రత.. రా ఆపరేషన్స్‌కు సంబంధించిన చాలా సిరీస్‌లు ఇంతకుముందు వచ్చాయి. అదే తరహాలో ఈ సిరీస్‌లోని ఈ సీజన్ కూడా కొనసాగుతుంది. కథ పరిధి విస్తృతంగా ఉండటం.. ఖర్చుకు వెనకాడకపోవడం మనకు తెరపై కనిపిస్తుంది. ఈ తరహా సిరీస్‌లకు యాక్షన్ సన్నివేశాలు ప్రధానమని చెప్పాలి. ఆ వైపు నుంచి ఆశించిన స్థాయిలో జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ఎమోషన్స్ వైపు నుంచి కూడా బ్యాలెన్స్ చేయాలనుకున్నారు. కానీ ఆ వైపు నుంచి సరైన ట్రాక్ వేసుకోలేకపోయారు. ఒక సమస్యపై కాకుండా రెండు సమస్యల దిశగా రా టీమ్ కదలడం, రెండు పడవలపై ప్రయాణం మాదిరిగా అనిపిస్తుంది. ప్రధానమైన కథాంశం ఆసక్తికరంగా ముందుకు సాగుతుండగా, బ్యాంకులకు జిగ్నేష్ అనే వ్యాపారవేత్త టోపీపెట్టి పారిపోవడమనే విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఇది ప్రధానమైన అంశానికి అంతరాయాన్ని కలిగించినట్టుగా అనిపి స్తుంది. అలాగే చాలా పాత్రలు తెరపైకి వస్తుంటాయి గానీ, వాటికి సరైన ప్రాధాన్యత లేకపోవడం కనిపిస్తుంది. నటీనటుల పనితీరు దర్శకుడు ప్రధానమైన అంశానికి సంబంధించిన కథను బలంగానే రాసుకున్నారు. అయితే హీరో.. విలన్ పాత్రలు మినహా, మిగతా పాత్రలేవీ ప్రేక్షకులను ప్రభావితం చేయలేకపోయాయి.

# కాకి దురాలోచన



**కాకి దురాలోచన :** రామచిలుక, వడ్రంగి పిట్ట మంచి స్నేహితులు. ఒకరోజు అవి ఆకాశంలో ఆనందంగా ఎగరసాగాయి. ఎండ వేడి పెరగటంతో ఎక్కడైనా విశ్రాంతి తీసుకోవాలను కున్నాయి. కిందకు చూశాయి. ఓ పెద్ద మర్రి చెట్టు కనపడింది. ఆనందంతో రెండు పక్షులు చెట్టు మీద వాలాయి. కాసేపు సేద తీరాలని నిర్ణయించుకున్నాయి. మాటల మధ్య ఎవరు గొప్పో అనే చర్చ వచ్చిం ది. నేను గొప్ప" అంటే కాదు, నేను గొప్ప" అని వాదించుకోసాగాయి. అప్పటిదాకా స్నేహంగా మెలిగిన అవి బద్ధశత్రువుల్లా మారిపోయాయి. ఇదంతా దూరం నుంచి ఒక కాకి గమనించింది. పక్షు లున్న కొమ్మ మీదకు ఎగురుకుంటూ వచ్చింది. విరోధులుగా మారిన స్నేహితులను చూసిలో లోపల ఆనందపడింది. దానికి ఎప్పటి నుంచో వాటిని చంపి తినాలని కోరిక. ఆ విషయం బయటపడకుండా వాటిని ఉద్దేశించి మాట్లా డింది. ఇప్పటిదాకా మీరు స్నేహితుల్లా మెలిగారు. ఒక్కసారిగా బద్ధశత్రువులుగా మారటం బాధాకరం. మిత్రుల మధ్య అలకలు ఉండాలి కానీ అపార్థాలు ఉండకూడదు" అంటూ లేని ప్రేమను కనబర్చింది చిలుక, వడ్రంగి పిట్టకు. కాకి దొంగ పొగడ్తలతో చిర్రెత్తుకొచ్చింది. నీ మాటలు కట్టిపెట్టు. మా ఇద్దరిలో ఎవరు గొప్పో తేల్చు" అన్నాయి. ముందుగా చిలుకతో: పక్షుల్లో నీ అంత అందమైన పక్షి లేదు. ఆకుపచ్చని రంగు బాగుంటుంది. అలాగే నీ ముక్కు కూడా. పండ్లను నీలా ముక్కుతో పొడిచి అందంగా తినటం మరో పక్షి చేయ లేదు. అంతెందుకు, నీ అందంలో కొద్దిగైనా ఆ దేవుడు నాకు ఇవ్వలేదు. పైగా నీ మాటలు ముద్దొస్తాయి" అని పొగిడింది. అలాగే వడ్రంగి పిట్టతో: నీ ముక్కు పొడవు, అది నీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. పదునైన ముక్కుతో చెట్లకు రంధ్రాలు చేసి నివాసాలుగా మార్చుకోవటం ప్రశంసనీయం. నీలా చెట్లకు రంధ్రాలు చేయ టం మరో పక్షికి చేతకాదు. దాంతో నువ్వెంత బలవంతురాలివో అర్థమవుతుంది" అన్నది.

# బిగ్ అప్‌డేట్ : వార్ 2 ట్రైలర్ రిలీజ్ డేట్ ప్రకటించిన చిత్రబృందం



**వార్ 2 చిత్రం :** బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ మరియు టాలీవుడ్ సంచలనం జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం వార్ 2. యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇద్దరు అగ్ర తారలు ఒకే తెరపై కనిపించనుండటంతో సినిమాపై అటు బాలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ అంచనాలు ఆకాశాన్ని అంటాయి. అభిమానులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. జులై 25న విడుదలకానున్న వార్ 2 ట్రైలర్ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో, మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, సినిమా ట్రైలర్ అప్‌డేట్‌ను అధికారికంగా ప్రకటించారు. వార్ 2 ట్రైలర్‌ను ఈ నెల 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ వార్త సినిమా అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. ట్రైలర్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్న వారికి ఇది శుభవార్త. ఇటీవల, దాదాపు 2 నిమిషాల 39 సెకన్ల నిడివి గల ఈ ట్రైలర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ యు/ఎ (16+) సర్టిఫికేట్‌ను జారీ చేసింది. దీంతో ఈ మూవీ ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచడం ఖాయమని చిత్ర బృందం నమ్ముతోంది. యాక్షన్ ప్రియులకు ఇది కనుల పండుగలా ఉంటుందని అంచనా వేస్తున్నారు. హృతిక్ రోషన్ – ఎన్టీఆర్ ఢీ: వార్ 2 ట్రైలర్ పై భారీ అంచనాలు వార్ చిత్రంలో కబీర్‌గా తన నటనతో ఆకట్టుకున్న హృతిక్ రోషన్ ఈ సినిమాలో తిరిగి అదే పాత్రలో కనిపించనున్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రంతో ప్రతినాయకుడి పాత్రలో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆయన పాత్ర సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తుందని భావిస్తున్నారు. ఈ సినిమాలో కియారా అద్వానీ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇది యశ్ రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్‌లో ఆరో చిత్రం కావడంతో, దీనిపై అంచనాలు మరింత పెరిగాయి. పఠాన్, టైగర్ సిరీస్ సినిమాల మాదిరిగానే వార్ 2 కూడా బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తుందని సినీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ట్రైలర్ విడుదలైన తర్వాత సినిమాపై హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ట్రైలర్ కోసం మీరు ఎదురుచూస్తున్నారా?

# ప్రమోషన్లకు అడ్డంకిగా ఉన్న అడ్వకసీ ఉత్తర్వులను ఉపసంహరించాలి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో పనిచేస్తున్న ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయుల ప్రమోషన్లకి అడ్డంకిగా ఉన్న అడ్వకసీ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్సి, ఎసిసి ఉపాధ్యాయ సంఘం టిఎస్ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ఇప్పటికే పనిచేస్తున్న రెండు ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘాలు ఐక్యమై ఒకే బలమైన సంఘంగా ఏర్పడాలని భావించి సోమవారం హైదరాబాద్ లో సమావేశమైన సంఘాలు ఎస్సి, ఎసిసి ఉపాధ్యాయ సంఘం తెలంగాణ స్టేట్గా ఏర్పడినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ తెలిపారు. ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా పనిచేసి ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయులు ఐక్యంగా కలిసి పనిచేసి, సంఘాన్ని బలోపేతం చేస్తూ ఎసిసి, ఎసిటి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుకోవాలని నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ నూతన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెంట అంజయ్య తెలిపారు. రెండు ఎసిసి, ఎస్టి ఉపాధ్యాయ సంఘాలు ఐక్యమై, ఏకీకరణ చెంది, ఒకే బలమైన సంఘంగా ఏర్పడి.. మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే, భారతరత్న బాబా సాహెచ్ బిఆర్ అంబేద్కర్, సావిత్రి బాయి పూలేల ఆశయ సాధన కొరకు పనిచేయాలని తీర్మానించినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు, ట్రాన్సఫర్లు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఎస్సి, ఎసిటి ఉపాధ్యాయుల ప్రమోషన్లకు అడ్డంగా ఉన్న అడ్వకసీ ప్రభుత్వ ఉత్తర్వును నంబర్ 2ను, మెమో నంబర్ 26559ను రద్దు ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదలీలు చేపట్టాలి ఎస్ సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘాల ఏకీకరణ సమావేశాన్ని సోమవారం హైదరాబాద్లోని సామ్రాట్ అశోక భవనంలో నిర్వహించి ఏకగ్రీవంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర అక్యక్షులుగా తొంట సత్యనారాయణ (యాదాద్రి భువనగిరి జిల్లా) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్స్ గా సూర్యదేవర దానయ్య (రంగారెడ్డిజిల్లా), చాగంటి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెంట అంజయ్య (సిరిసిల్ల జిల్లా), రాష్ట్ర కోశాధికారిగా నంది సుశీల్ కుమార్ (నిజామాబాద్ జిల్లా) రాష్ట్ర ప్రధాన సలహాదారుగా బందార రవి వర్ధన్, రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా పారునంది రామయ్య, మోతె సాయన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు నూతన రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ తెలిపారు.



# ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో రాశీ ఖన్నా ఎంట్రీ

**ఉస్తాద్ భగత్ సింగ్‌లో రాశీ ఖన్నా కీలక పాత్రలో!**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో ఇప్పటికే శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా, ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌లో ప్రముఖ నటి రాశీ ఖన్నా కూడా భాగమయ్యారు. ఈ విషయాన్ని సినిమా మేకర్స్ అధికారికంగా ధృవీకరిం చారు. మైత్రీ మూవీ మేకర్స్ తమ సోషల్ మీడియాలో రాశీ ఖన్నా షూటింగ్‌లో జాయిన్ అయినట్లు ఒక పోస్ట్ పెట్టారు. ఈ సినిమాలో ఆమె శ్లోక అనే కీలక పాత్రలో నటిస్తున్నారని, ఆమెకు స్వాగతం పలుకుతూ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. శ్లోక పాత్ర కథాంశానికి సరికొత్త కోణాన్ని, బలాన్ని తీసుకువచ్చే ఒక బలమైన, కీలకమైన పాత్రగా ఉంటుందని మేకర్స్ స్పష్టం చేశారు. ఈ మూవీలో రాశీ ఖన్నా శ్లోక పాత్రలో ఫోటోగ్రఫీ జర్నలిస్ట్‌గా కనిపించబోతున్నారు. ఆమె పాత్ర చిత్రానికి మరింత లోతును, ఆసక్తిని జోడిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ఈ షెడ్యూల్ ఈ నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉంది. హీరో పవన్ కల్యాణ్‌తో పాటు, సినిమాలోని ప్రధాన తారాగణం అంతా ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. పవన్‌హరీష్ శంకర్ కాంబోలో మళ్లీ మ్యాజిక్‌కు రెడీ గబ్బర్ సింగ్ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఉస్తాద్ భగత్ సింగ్ పై అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ కాంబినేషన్ మరోసారి బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తుందని అంతా ఆశిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు నవీన్ ఎర్నేని మరియు వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సినిమాలో ఇతర కీలక పాత్రల్లో ప్రతిబన్, కెఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, అవినాశ్ (కేజీఎఫ్ ఫేమ్), గౌతమి, నాగ మహేశ్ వంటి సీనియర్ నటులు మరియు ప్రముఖ తారాగణం నటిస్తున్నారు. రాశీ ఖన్నా చేరికతో ఉస్తాద్ భగత్ సింగ్‌పై అంచనాలు మరింత పెరిగాయని చెప్పొచ్చు. ఆమె పాత్ర సినిమా కథకు ఎంత బలాన్ని చేకూరుస్తుందో వేచి చూడాలి. ఈ యాక్షన్‌ప్యాక్డ్ ఎంటర్‌టైనర్ విడుదల కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## బ్లాక్ మాస్ ఎగుమతులపై భారత్ ఆంక్షలు.. చైనాకు భారీ షాక్




**బ్లాక్ మాస్ అంటే ఏమిటి?**

బ్లాక్ మాస్ అనేది లిథియమ్‌అయాన్ బ్యాటరీలను ష్రెడ్ చేసిన తరువాత లభించే ఓ పొడి పదార్థంగా చెప్పుకోవచ్చు. ఇందులో లిథియమ్, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి కీలకమైన ఖనిజాలు ఉంటాయి. బ్లాక్ మాస్కు భారీగా డిమాండ్ ఉంది. దేశవ్యాప్తంగా ఈవీలు, ఎనర్జీస్టోరేజ్ సిస్టమ్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ పెరుగుతున్న నేపథ్యంలో దీని ధరలు తెలియకుండానే ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ పొడిని మనం చైనా కు అత్యంత తక్కువ ధరకే స్క్రాప్కింద చైనాకు ఎగుమతి చేస్తున్నాం. ఇది మనదేశం లోనే చాలా ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. చైనా దీన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, బ్యా టరీలను తయారు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నది. తద్వారా చైనాకు భారీగా లాభాలు పొందుతున్నది. దీనివల్ల మనకు కలిగే లాభాలు ఏమిటి? బ్యాటరీ ముడిపదార్థాల దిగుమతులపై మనదేశం ఆధారపటాన్ని భారీగా తగ్గించవచ్చు. లోకల్ తయారీదారులకు ఖర్చులు బాగా తగ్గతాయి. ఆత్మనిర్భర్ ఆత్మనిర్భర్ భారత్లో సర్క్యులర్ ఎకా నమీ లక్ష్యాలను వేగంగా కేంద్ర సాధించ వచ్చు. ఆధారపటాన్ని భారీగా తగ్గించవచ్చు. లోకల్ తయారీదారులకు ఖర్చులు బాగా తగ్గ తాయి. ఆత్మనిర్భర్ భారత్లో సర్క్యు లర్ ఎకానమీ లక్ష్యాలను వేగంగా కేంద్రం సా ధించవచ్చు. బ్లాక్ మాస్ అంటే ఏమిటి? బ్లాక్ మాస్ అనేది లిథియంఆయాన్ బ్యాటరీలను రీసైకిల్ చేసిన తర్వాత వచ్చే మిశ్రమ పదార్థం. ఇందులో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి విలువైనలో హాలు ఉంటాయి, ఇవి కొత్త బ్యాట రీల తయారీకి కీలకం.

# ఆస్పత్రిలో హత్యకేసు.. ఇద్దరు అనుమానితులకు గాయాలు

**దేశంలో :** దేశంలో నే సంచలనం సృష్టించిన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గ్యాంగ్స్టర్ హత్య కేసులో పోలీసులు అనుమానితుల కోసం గాలిస్తున్నారు. గతవారం పాట్నా లోని ఓ ఆస్పత్రిలో చందనిమిశ్రా అనే గ్యాంగ్‌స్టర్పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపి, హతమార్చిన ఘటన విధితమే. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటన తీవ్రసం చలనంగా మారడంతో పోలీసులకు ఈ కేసుసవాలుగా మారింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నిందితుల కోసం జల్లెడపడుతున్నారు. ఇందులో భాగంగా ఆరా పట్టణంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానితులు ఎదురయ్యారు. అయితే వారు పారిపోయే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిపై కాల్పులు జరిపారు. ఈ ఎన్ కౌంటర్లో హత్య కేసుకు సంబంధించిన ఇద్దరు అనుమానితులకు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. సోమవారం అర్ధరాత్రి మిశ్రా హత్య కేసుతో సంబంధం ఉన్న నేరస్థులను పట్టుకునే ప్రయత్నం చేయగా ఎన్ కౌంటర్ చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. కేసులో కీలక పురోగతి ఐసీయులో చికిత్స పొందుతున్న గ్యాంగ్స్టర్ చందనిమిశ్రాను దుండగులు లోపలికి వెళ్లి కాల్పులు చేసి, హతమార్చారు. ఈ దృశ్యాలు ఆస్పత్రి సీసీ



కెమెరాలో రికార్డు అయ్యాయి. ఈ భయానక దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారడంతో దేశంలోనే సంచలన కేసుగా మారిం ది. ఘటనలో ఐదుగురు నిందితులను గుర్తించిన పోలీసులు ఒకరిని అరెస్టు చేసినట్లు వెల్లడిం చారు. మిగతా నలుగురు నిందితుల కోసం పోలీ సులు ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల దేశంలో హత్యలు పెరిగిపోతున్నాయి. ఏకంగా ఐసీయులో చికిత్స పొందుతున్న వ్యక్తు లు నేరుగా ఆస్పత్రిలోకి ప్రవేశించారంటే అక్కడ ఉన్న భద్రతలోపాలు స్పష్టంగా తెలుపుతున్నది. నిత్యం సెక్యూరిటీ ఉండే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి ఘటనలు జరగడంతో ఒక్కసారిగా దేశం లోని కార్పొరేట్ ఆస్పత్రిల్లోని భద్రతపై ఆందో ళనలు వ్యక్తం అవుతున్నాయి.

# ఇకపై వీటి ఆధారంగానే హెచ్ – 1 బీ వీసా జారీ!

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ :** రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునుం చేవిదేశీయులకు చుక్కలు చూపి స్తున్నారు. ప్రత్యే కంగా వలసదారులపై కొరడానుఝుళిపిస్తున్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా భారతీయులను ఇండియాకు ప్రత్యే కవిమానంలో వెనక్కిపంపిన విషయం విధితమే. అక్రమ వలసదారులను వెనక్కి పంపడమే కాకుండా, కొత్తగా అమెరికాకు వచ్చే వారిపై పలు ఆంక్షలను విధిస్తున్నారు. దీనిలో భాగంగా వీసా నిబంధనల్లో పలు కఠిననియ మాలకు నిర్ణయాలు తీసుకున్నారు. డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యూలేటరీ అఫైర్స్ ఫర్ రివ్యూ కార్యాలయానికిపంపింది. హెచ్1 బీ వీసాలు జారీ పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉన్నాయి. వీటిలో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ చేసిన వర్కర్ల కోసం చేశా రు. ఎలాంటి పరి మితి లేని వీసాలను విశ్వ విద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. లాటరీ విధానం ఉండకపోవచ్చు.. రిజర్వుతాజాగా ఈ విధానాన్ని నిలిపివేసినట్లు ఇటీవల యూఎస్ సిటి జన్ షిప్ అండ్ ఇమి గ్రేషన్ సర్వీసెస్ప్ర కటించింది. దీనికి కారణం 20 26 వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడమే. దీంతో2026 ఏడాదికి లాటరీ విధానం బహుశా ఉండకపోవచ్చని అధి కారులు భావి స్తున్నారు. లాటరీవిధానంలో వీసా దారు లను ఎంపిక చేస్తారు. జీతం, సీనియార్టీ ఆధారం గా వీసాలు జారీ చేస్తేవాటి ఆర్థిక విలువలు 88 శాతం పెరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ట్రంప్ రెండోసారిఅధికారంలోకి వచ్చాక పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారం గా వీసా లు జారీ చేశారు. డీహెచ్ఎస్ పంపిన ప్రతి పాదనపై వెయ్యి వరకు పబ్లిక్ కామెంట్లు వచ్చి నట్లు బ్లూమ్ బెర్గ్ రిపోర్ట్ చేసింది. తమ దేశ చట్టా లకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ట్రంప్ ప్రకటిం చడ మేకాక ఇప్పటికే పలువురి విద్యార్థులపై చర్యలు తీసుకున్నారు. ఉన్న పళంగా దేశాన్ని వదిలేసి వెళ్లాల్సింది గా హుకుం జారీ చేసిన సంగతి తెలిసిందే.

